# మక్తల్ లో బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయం



మక్తల్, ఆగస్టు 25(తీన్మార్ న్యూస్): రాబోయే ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదిరెడ్డి జలంధర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని అమరచింత మండలంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అసెంబ్లీ ప్రభాస్ యోజన కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు.

వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని ఎన్నికల్లో బిజెపి పార్టీ అకాండ మెజార్టీతో గెలిపించడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని దిమా వ్యక్తం చేశారు. బిజెపి పార్టీ ప్రజల కోసం పనిచేసే పార్టీ అని నాయకుల కోసం పని చేసే పార్టీ కాదని అన్నారు. పలు సర్వేల ఆధారంగా మక్తల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీకి ఆధారభిమానాలు ఉన్నాయని వెల్లడైందన్నారు. కార్యకర్తలందరూ కలిసికట్టుగా పని చేసి మక్తల్ నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యేని ఎన్నుకొని ప్రధానమంత్రి అయిన నరేంద్ర మోడీ గిఫ్టుగా ఇద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాభిశీల బొడ్రాయి ల పూజ





మక్తల్, ఆగస్టు 25(తీన్మార్ న్యూస్): మక్తల్ పట్టణంలోని శుక్రవారం రోజు నాబీసీల బొడ్రాయిల పూజా కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. 11 జంటలచే వేద పండితులు మొట్టమొదటి పూజ గోపూజ, వినాయకుని పూజ, కలష పూజ మరియు నవగ్రహ పూజ, హెూమంను, రాఘవేందర్ చారి పండితులు, శ్యాంసుందర్ జోషి, వంశీ జోషి, విద్యాసాగర్ జోషి, ప్రాణేష్ చారి, పడమటి ఆంజనేయ స్వామి పూజారులు మరియు వేద పండితులచే ఇట్టి కార్యక్రమం నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమంలో సృజన మధుసూదన్ రెడ్డి దంపతులు, భాగ్య చంద్రకాంత్ గౌడ్ దంపతులు, ఆశిరెడ్డి దంపతులు, శ్రీహరి దంపతులు, పావని మల్లికార్జున దంపతులు, వెంకటేష్ దంపతులు, దత్తు దంపతులు, సాగర్ దంపతులు, రమేష్ దంపతులు, ప్రదీప్ దంపతులు సుకన్య శేఖర్ దంపతులు, పూజా కార్యక్రమంలో మంగళారతులు తీసుకొని స్వామివారి ఆశీస్సులు పొందినారు. ఈ కార్యక్రమంలో మాన్వి రామారావు, బి.కొండయ్య బిజెపి, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మారెడ్డి ఎక్స్ జెడ్పిటిసి, శ్రీనివాస్ గుప్తా, గోపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి రవికుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ లో చేరిక

- పెబ్బేరు పట్టణ అభివృద్ధిలో ప్రతి యువకుడు భాగం కావాలి
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



పెబ్బేరు, ఆగస్టు 25(తీన్మార్ న్యూస్): సీఎం కేసీఆర్ జనరంజక పాలన చూసి బీఆర్ఎస్ లోకి వలసలు కొనసాగుతున్నాయని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. 6వ, 7వ వార్డులకు చెందిన శివసాయి యూత్ సభ్యులు 100 మందికి పైగా మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కేసీఆర్ అద్భుతమైన పాలన, రాష్ట్రంలో మరియు వనపర్తి నియోజకవర్గంలో అమలవుతున్న మంత్రి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులమై బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. అనంతరం మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం ఉంటుందన్నారు. కేసీఆర్ అభివృద్ధి పితామహుడని, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో అగ్రగామిగా నిలిపిన దార్శనిక పాలకుడని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సర్వతో ముఖాభివృద్ధి చెందే విధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని అయన కొనియాడారు. అలాగే పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి అనునిత్యం కృషి చేస్తున్నటువంటి మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ ని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త శ్రీ వంగూరు ప్రమోద్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రె స్వామి, కౌన్సిలర్లు చిన్న ఎల్లారెడ్డి, గోపిబాబు, రామకృష్ణ, పట్టణ బిఆర్ఎస్ నాయకులు మేకల ఎల్లయ్య, నరేష్, టౌన్ ప్రెసిడెంట్ దిలీప్ రెడ్డి, అక్కల జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# సుజల దాత బిర్లా ఐలయ్య

- ఎంపీపీ గంధ మల్ల అశోక్



ఆలేరు, ఆగస్టు 25(తీన్మార్ న్యూస్): సుజల దాత బిర్లా ఐలయ్య అని ఆలేరు ఎంపీపీ గంధ మల్ల అశోక్ అన్నారు. శుక్రవారం బీర్ల ఐలయ్య సహకారంతో మండలంలోని కొలనుపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఇంటింటికి వాటర్ క్యాన్లు పంపిణీ చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో

గ్రామ శాఖ అధ్యక్షులు విజయేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చాడ రాజు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్, వార్డు సభ్యులు అమృతం బాలరాజు, గౌండ్ల మఠం రాజశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్, ఉపాధ్యక్షుడు పరశురాములు,

యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్, సీనియర్ నాయకులు ఆకుల సోములు, బండ వీర మల్లయ్య, నర్సింలు, కాటమరాజు నర్సింలు, గుండెల రవి, వెంకటేష్, రాజు, సంపత్, రమేష్, కరుణాకర్, చరణ్, అశోక్, సురేష్, చందు, శ్రీకాంత్, బాలరాజు, సాయి, కళ్యాణ్, శశి, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సామూహిక వరలక్ష్మి వ్రతం



పెబ్బేరు, ఆగస్టు 25(తీన్మార్ న్యూస్): పెబ్బేరు శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయం,షిర్డీ సాయిబాబా ఆలయంలో సామూహిక శ్రీ వరలక్ష్మి వ్రతం వైభవంగా నిర్వహించారు. శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం మహిళలకు పవిత్ర వారం అయ్యప్పస్వామి,

సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరలక్ష్మి దేవిని కొలువుదీర్చి ప్రధానార్చకుల ఆధ్వర్యంలో గణపతిపూజ, పుణ్యాహవచనం అనంతరం మహిళలతో అమ్మవారి అష్టోత్తర శతనామ పూజలు ఆచరింపజేశారు. అనంతరం పండితులు వరలక్ష్మీదేవి వ్రతకథను చదివి వినిపించారు. గణపతి పూజ,వరలక్ష్మి అమ్మవారికి అభిషేకం, మహిళలు సామూహికంగా వరలక్ష్మి వ్రతం, అమ్మవారి దర్శనం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

# గార్లపాడు లో లెప్రసి సర్వే

- టిబి సూపర్ వైజర్ జయప్రకాష్






రాజోలి, ఆగస్టు 25(తీన్మార్ న్యూస్): మండల పరిధిలోని తూర్పు గార్లపాదు లో ఇంటింటికి తిరిగి లెప్రసి సర్వేలు చేశామని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్ వైజర్ జయప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ కుష్ఠ వ్యాధి నిర్మూలన కార్యక్రమం లో భాగంగా కుష్ఠ వ్యాధి గ్రస్తుల గుర్తింపు ఉద్యమం కొనసాగుతున్నది అని ఆయన అన్నారు. స్పర్శ లేని మచ్చలు ఎర్రని రాగి రంగుల మచ్చలు గోధుమ రంగు గల మచ్చలు కాళ్ళు చేతులలో తిమ్మిర్లు రావడం చమట రాకుండా ఉన్న మచ్చలు తదితర లక్షణాలు ఉన్న వారిని గుర్తించడానికి ఇంటింటికీ తిరిగి వైద్య ఆరోగ్య సిబ్బంది లెప్రసి సర్వే చేస్తున్నారు అని ఆయన అన్నారు. ఉదయం 6గంటల నుండి 9గంటలు వరకు ఆశా వర్కర్లు ప్రతి రోజు 20ఇళ్ళను సర్వే చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్ వైజర్ జయప్రకాష్, లెప్రసి నోడల్ పర్సన్ రంజిత్ కుమార్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# కుల వృత్తులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

- రాజకీయాలకు అతీతంగా అందరికి సంక్షేమ పథకాల అమలు
- ప్రజలకు అండగా ప్రభుత్వ పథకాలు





పెబ్బేరు, ఆగస్టు 25(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం 395 మందికి రూ.3.95 కోట్ల విలువైన బీసీ బంధు ప్రొసీడింగ్స్, 361 మంది దివ్యాంగులకు పెంచిన ఫించన్ రూ.3016 నుండి రూ.4016 ప్రొసీడింగ్స్ ను లబ్దిదారులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ కిట్, రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మి, న్యూట్రిషన్ కిట్ ల మాదిరిగా పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు వర్తింపచేస్తున్నామని పేర్కొన్నారు. సామాన్యులకు అండగా నిలవాలి అన్నది కేసీఆర్ ఆలోచన అని వృత్తులు గతంలో మాదిరిగా వారికి ఉపాధి ఇవ్వడం లేదని వారికి ఆర్థిక చేయూత ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఆలోచన తెలిపారు. ఇదే క్రమంలో దశలవారీగా అందరికీ రూ.లక్ష సాయం అందుతుందని, ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకుంటే విడతలవారీగా ప్రతి ఒక్కరికీ సాయం అందుతుందన్నారు.

పనిచేసుకునే ప్రతి చేతికి పని కల్పించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అని ఉద్ఘాటించారు. గత 9 ఏళ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ అదే లక్ష్యంతో పనిచేస్తున్నారనీ నేడు తెలంగాణ నుండి వలసలు ఆగిపోయాయనీ ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చి ఇక్కడ ఉపాధి పొందుతున్నారనీ అన్నారు. అన్నార్తులకు అండగా నిలవాలని ఆసరా ఫించన్లు ఇస్తున్నామని దివ్యాంగులకు ఫించన్ రూ.4016కు పెంచడం మూలంగా వనపర్తి నియోజకవర్గంలో 6551 మందికి లబ్ధి చేకురిందాన్నారు. రైతును నిలబెట్టాలన్న ఉద్దేశంతో ఉచిత కరంటు, రైతుభీమా, రైతుబంధు, సాగునీళ్లు ఇస్తూ పండించిన పంటలు కొనుగోలు చేస్తూ అండగా నిలుస్తూ, వ్యవసాయం బాగుపడడంతో దాని చుట్టూ అల్లుకున్న రంగాలు నిలదొక్కుకుంటున్నాయన్నారు. వ్యవసాయ రంగం బలపడడంతో అనేక వ్యాపార రంగాలు నూతనంగా ఏర్పాటు అవుతున్నాయనీ ఒక్క వనపర్తిలో వెయ్యికి పైగా బంగారు దుకాణాలు, 50 వరకు బిర్యానీ సెంటర్లు

ఏర్పాటయ్యాయి. కార్ల షోరూంలు, బైక్ షోరూంలు, సూపర్ మార్కెట్ల రాకతో వేల మందికి కొత్తగా ఉపాధి లభిస్తున్నదనీ చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఒకనాడు పదెకరాల రైతు కూడా తిండికి తండ్లాడిన పరిస్థితి నుండి గట్టెక్కడం తెలంగాణ సాధించిన విజయం అని సమాజంలో వెనకబడ్డ వారికి కార్పోరేషన్ల ద్వారా చేయూతనందిస్తు దేశంలోనే ఆదర్శ రాష్ట్రం ఉన్నామన్నారు. పనిచేసిన ప్రభుత్వానికి ప్రజలు చేయూతనందించి, అండగా నిలవాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహకార సంస్థల చైర్మన్ రాజా వరప్రసాద్ రావు, జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్లు, ఎంపీటీసీలు ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వాటర్ షెడ్ పనులను ప్రారంభించిన నాబార్డ్

- హాజరైన జనరల్ మేనేజర్ శ్రీ డాక్టర్.హరి గోపాల్





తుర్కపల్లి, ఆగస్టు 25(తీన్మార్ న్యూస్): మండలంలోని గోపాలపురం గ్రామంలో నాబార్డ్ ఆర్థిక సహకారంతో మారి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న చిన్న లక్ష్మాపూర్ వాటర్ షెడ్ పనులను తెలంగాణ నాబార్డ్ జనర మేనేజర్ డాక్టర్ వై హరగోపాల్ ప్రారంభించారు. వాటర్షెడ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ఈ సమావేశంలో జిఎం మాట్లాడుతూ వాటర్షెడ్ కార్యక్రమంలో మంజూరైన నిధులను ఈ రెండు గ్రామ ప్రజలు పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ద్వారా వచ్చే ఫలితాలను భూ సంరక్షణ జల సంరక్షణ మరియు పశ్ సంపద పంటల పంటల దిగుబడిని పెంపొందించుటకు మారి సంస్థ ద్వారా ప్రజలందరూ వాటర్షెడ్ ఫలాలను అందుకోవాలని కోరినారు. అదేవిధంగా వాటర్షెడ్ యొక్క పనులను మట్టి పనులు మరియు వ్యవసాయ సంబంధిత కూరగాయల పెంపుదల మరియు ప్రతి రైతు వినియోగించుకోవాలని కోరినారు. కార్యక్రమంలో గోపాలపురం ఉపసర్పంచి ఆంజనేయులు, వార్డు సభ్యులు, యాదాద్రి భువనగిరి మరియు నల్గొండ నాబార్డ్ డిడిఎం లు వినయ్ కుమార్, సత్యనారాయణ, మారి సంస్థ ప్రతినిధులు వెంకట్, యాదగిరి, రాజు, మల్లేష్ వాటర్ షెడ్ కమిటీ అధ్యక్షులు దూబల నరసింహారెడ్డి, మహేందర్రెడ్డి, జగన్, సరితా, లలిత, చంద్రకళ, బాలమ్మ, మోత్కుపల్లి నర్సింలు, బీమరి కుమారు, కొండయ్య, పెద్దలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

- అందించిన బిఆర్ఎస్ ఎన్నికల సమన్వయ కర్త ప్రమోద్ రెడ్డి



పెబ్బేరు, ఆగస్టు 25(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలం, కంచిరావుపల్లి గ్రామానికి చెందిన తెలుగుచుక్క కాశమ్మ కూతురు చంద్రమ్మ అనారోగ్యంతో చనిపోయిన విషయం తెలుసుకున్న వనపర్తి నియోజక వర్గ బిఆర్ఎస్ ఎన్నికల సమన్వయ కర్త ప్రమోద్ రెడ్డి సహాయంతో రూ.5,000/- ఆర్థిక సహాయాన్ని కంచిరావుపల్లి బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు వెళ్లి కుటుంబానికి అందజేశారు.

# గాంధీ భవన్ లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు

- సమర్పించిన టిపిసిసి సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి





ఇబ్రహీంపట్నం, ఆగస్టు 25(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టిపిసిసి సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి శుక్రవారం రోజు గాంధీ భవన్ లో దరఖాస్తును సమర్పించారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు తనకు అన్ని రకాలుగా అర్హత ఉందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి తనకు అవకాశం కల్పించాలని కోరారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా తనను ప్రకటించాలని కోరుతూ, కాంగ్రెస్ అధిష్టానం టీపీసీసీ అధ్యక్షులు శ్రీ.ఏనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గాంధీ భవన్ లో టీపీసీసీ ఎలక్షన్ కమిటీ అధికారికి తన పూర్తి వివరాలను, పార్టీ కొరకు చేసిన కృషి, కార్యకర్తలకు, ప్రజలకు చేసిన సేవ కార్యక్రమాలను దరఖాస్తు రూపంలో జతపరిచి అందజేశారు. అలాగే మర్రి నిరంజన్ రెడ్డినిర్వహించిన పదవులు ఆదిభట్ల మాజీ సర్పంచ్, ఎంపీటీసీ కప్పపాడు, ఎంపీపీ ఇబ్రహీంపట్నం, జడ్పిటిసి మంచాల, కౌన్సిలర్ ఆదిభట్ల, ఎంఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యం సేవా కార్యక్రమాలు ధరఖాస్తు లో పొందుపర్చారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ముఖ్యనాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఎదురు దెబ్బలు తగిలినా ఆగని అమెరికా యుద్ధోన్మాదం

ఇటీవలి కాలంలో తమ ఆధిపత్యానికి సవాలు ఎదురవుతున్నదనే భయం అమెరికాను పట్టి పీడిస్తున్నది. అమెరికా ఆయుధ ఉత్పత్తిదారులు నిరంతరం ఎక్కడో ఒక చోట ఉద్రిక్తత, రక్తపాతాన్ని కోరుకుంటారు. దానికి అనుగుణంగా అమెరికా ప్రభుత్వం పని చేస్తుంది. రానున్న పది సంవత్సరాల్లో పశ్చిమ పసిఫిక్, ఆసియాలో చైనా పెద్దదిగా ఉంటుందని, 2049 నాటికి మొత్తంగా సామర్ధ్యంలో అమెరికా మిలిటరీని అధిగమించనుందని అమెరికా మిలిటరీ జాయింట్ చీఫ్ మార్క్ మిలే చెప్పాడు. చైనాతో పోరును దృష్టిలో వుంచుకొని అమెరికా రక్షణ బడ్జెట్‌ను పెంచుతున్నట్లు రక్షణ మంత్రి లాయడ్ ఆస్టిన్ చెప్పాడు. ఇటీవలి వరకు అమెరికా తొత్తుగా ఉన్న హొండూరాస్ ఆదివారం దానితో సంబంధాలను తెగతెంపులు చేసుకొని చైనాతో దౌత్య సంబంధాలను ఏర్పాటు చేసుకుంది. ఇంతకు ముందున్న ప్రభుత్వం అమెరికా ప్రాపకం కోసం తైవాన్‌ను ఒక దేశంగా గుర్తించింది. ఇప్పుడు అక్కడ వామపక్ష శక్తులు అధికారానికి రావటంతో సీన్ రివర్స్ అయ్యింది. మారుతున్న బలాబలాలకు నిదర్శనంగా 2016 నుంచి ఇప్పటి వరకు తొమ్మిది దేశాలు తైవాన్‌ను వదలి చైనాతో సంబంధాలు పెట్టుకున్నాయి. హొండూరాస్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ఒక ప్రతినిధి వర్గాన్ని పంపిన అమెరికా చివరికి చేసేదేమీ లేక మీ నిర్ణయాన్ని గౌరవిస్తామని చెప్పింది. ఇటీవలి కాలంలో తమ ఆధిపత్యానికి సవాలు ఎదురవుతున్నదనే భయం అమెరికాను పట్టి పీడిస్తున్నది. అమెరికా ఆయుధ ఉత్పత్తిదారులు నిరంతరం ఎక్కడో ఒక చోట ఉద్రిక్తత, రక్తపాతాన్ని కోరుకుంటారు. దానికి అనుగుణంగా అమెరికా ప్రభుత్వం పని చేస్తుంది. రానున్న పది సంవత్సరాల్లో పశ్చిమ పసిఫిక్, ఆసియాలో చైనా పెద్దదిగా ఉంటుందని, 2049 నాటికి మొత్తంగా సామర్ధ్యంలో అమెరికా మిలిటరీని అధిగమించనుందని అమెరికా మిలిటరీ జాయింట్ చీఫ్ మార్క్ మిలే చెప్పాడు. చైనాతో పోరును దృష్టిలో వుంచుకొని అమెరికా రక్షణ బడ్జెట్‌ను పెంచుతున్నట్లు రక్షణ మంత్రి లాయడ్ ఆస్టిన్ చెప్పాడు. రక్షణ సన్నద్ధతను కొనసాగించేందుకు జో బైడెన్ ప్రభుత్వం రికార్డు స్థాయిలో బడ్జెట్‌ను కేటాయించిందన్నారు. దీనితో ప్రతి విభాగాన్ని సంసిద్ధం గావించవచ్చన్నారు. మొత్తం లక్ష కోట్ల డాలర్లను బైడెన్ సర్కార్ సిద్ధం చేసింది. మిలిటరీ ఎత్తుగడల గురించి కూడా మిలే, ఆస్టిన్ వెల్లడించారు. ఆర్థికంగా దిగజారుడును మిలిటరీ హింసాకాండ ద్వారా పూడ్చుకోవచ్చని అమెరికా భావిస్తున్నది. ఏ దేశంలోనూ లేని విధంగా చైనాలో సంపద, వృద్ధి జరుగుతున్నదని, చైనా సంపద ఎంతగా పెరిగితే అంతగా ప్రపంచ శక్తిగా ఎదుగుతుందన్న భయం అమెరికాకు పట్టుకుంది.సినిమాలు, టీవీ చిత్రాల ద్వారా అమెరికన్లకు ముప్పు ఎలా ఎటువైపు నుంచి వస్తున్నదో చూపటం అక్కడ జరుగుతున్నది. వాటిలో గతంలో రష్యన్లు, ఇతర అమెరికా వ్యతిరేకులను ప్రతినాయకులుగా చూపేవారు. వారి మీద అమెరికన్లలో ద్వేషం పుట్టించేవారు. ఇప్పుడు చైనా, ఇతర దేశాల వారిని కూడా ప్రధానంగా చూపుతున్నారు. దానిలో భాగంగానే ఇటీవల కొన్ని అమెరికా సంస్థలు, పార్లమెంటు లోని రిపబ్లికన్ పార్టీ సభ్యులు కొన్ని ఊహాజనిత యుద్ధ క్రీడలను కంప్యూటర్లలో సృష్టించి జనానికి చూపుతున్నారు. వాటి ప్రకారం 2025 నాటికి తైవాన్ అంశం మీద అమెరికా–చైనా పోరుకు తలపడతాయని, దానిలో చైనా ఓడిపోతుందని చిత్రించారు. ఇది హాలీవుడ్ సినిమా వంటిదే. వాటిలో అమెరికా సిఐఎ గూఢచారులను తెలివిగలవారిగా ఇతర దేశాల వారిని దద్దమ్మలుగా చిత్రిస్తారు. నిజానికి ఇంతవరకు ఏ ఒక్క యుద్ధంలోనూ అమెరికా గెలిచిన ఉదంతం లేదు. అమెరికా రిటైర్డ్ నావీ అధికారి మార్క్ మాంట్‌గోమరీ ఓర్లాండోలో రిపబ్లికన్ ఎంపీలకు చైనాతో పోరు అనే ఒక ఊహా చిత్రాన్ని చూపాడు. దానిలో వేలాది మంది అమెరికన్లు మరణిస్తారని, విమానవాహక నావలను ముంచివేస్తారని చిత్రించాడు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో మిలిటరీలో పని చేస్తున్న వారిలో 15 నుంచి 50 మంది లేదా దేశం మొత్తంగా ఐదు నుంచి ఇరవై వేల మంది ఒక వారంలో మరణిస్తారని చూపాడు. దానిలో తైవాన్ రక్షణకు అమెరికా దళాలు చైనా ప్రధాన ప్రాంతంపై ఎలా దాడి చేసేది, దాని నౌకలను ఎలా ముంచేది, మిలిటరీని ఎలా చక్రబంధం చేసేది, వివిధ కోణాల్లో జరిగే పర్యవసానాలను చూపారు. ఇలాంటి వాటిని బూచిగా చూపి అమెరికా తన దుర్మార్గాలకు జనం సమ్మతిని సృష్టించాలని చూస్తున్నది. ఉక్రెయిన్ మాదిరి కాకుండా తైవాన్ ఆక్రమణకు చైనా పూనుకుంటే నేరుగా అమెరికా మిలిటరీని దింపుతారా అన్న ప్రశ్నకు జో బైడెన్ అవును అని సమాధానమిచ్చాడు. ప్రజాబలం, పట్టుదలలో ఎంతో ఉన్నతంగా ఉన్నప్పటికీ మిలిటరీ రీత్యా అమెరికాతో 50 సంవత్సరాల నాడు వియత్నాం సరితూగే స్థితిలో లేదు. అయినా బతుకు జీవుడా అంటూ అమెరికా మిలిటరీ ఎలా పారిపోయిందీ ప్రపంచమంతా చూసింది. ఆఫ్ఘనిస్తాన్‌లో జరిగిందీ అదే. తాలిబాన్లకు సలాం కొట్టి అమెరికన్లు వెళ్లారు. అలాంటిది చైనాతో ఢకొనెగలమని అమెరికన్లను నమ్మించేందుకు అక్కడి యుద్ధోన్మాదులు చూస్తున్నారు. "నూతన యుగంలో తైవాన్ సమస్య, చైనా పునరేకీకరణ" అనే పేరుతో 2022 ఆగస్టు పదవ తేదీన చైనా ఒక శ్వేత పత్రాన్ని ప్రకటించింది. తైవాన్ తనలో అంతర్భాగమే అని మరోసారి స్పష్టం చేసింది. ఒకే చైనా సూత్రానికి ఐరాస సాధారణ అసెంబ్లీ 2758వ తీర్మానం ద్వారా కల్పించిన చట్టబద్ధతపై ఎలాంటి సందేహం లేదని, ప్రపంచమంతటా గుర్తింపు పొందిందని దానిలో పేర్కొన్నారు. శాంతియుతంగా పునరేకీకరణ జరగాలని, తప్పనిసరైతే బలప్రయోగం తప్పదని కూడా స్పష్టం చేశారు. ఒకే దేశం–రెండు వ్యవస్థలనే విధానం కింద తైవాన్‌కు హామీ ఇస్తున్నట్లు తెలిపింది. చైనాపై ఒత్తిడి పెంచే పన్నాగంలో భాగంగానే నేడు ఉక్రెయిన్, రేపు తైవాన్ అన్న ప్రచారాన్ని అమెరికా ప్రారంభించింది. దేనికైనా సిద్ధమేనని చైనా కూడా స్పష్టం చేయదలచుకుంది. తాజాగా మిలిటరీకి అందచేసిన వాటితో సహా విన్యాసాల్లో భూ, సముద్ర, గగన తల అస్త్రాలన్నింటినీ బహిరంగంగానే చూపింది. ఉక్రెయిన్ సంక్షోభం తరువాత చైనా–రష్యా బంధం మరింతగా బలపడిన పూర్వరంగంలో చైనా మీద మరింతగా కేంద్రీకరించాలని అమెరికా గూఢచార సంస్థలు ఒక నిర్ణయానికి వచ్చాయి. దానికి ప్రతిగానే ఇటీవల జిన్‌పింగ్ మాస్కో వెళ్లి పుతిన్‌తో మరింత గట్టిగా బంధానికి తెరతీశాడు. ఏడు దశాబ్దాల నాడున్న చైనాకు నేటి చైనాకు ఏ విధంగానూ పోలికే లేదు. ఇరాన్–సౌదీ ఒప్పందాన్ని కుదిర్చి తన పలుకుబడి ఏమిటో ప్రపంచానికి చాటింది. ఇటీవల డేనియల్ ఎల్స్‌బర్గ్ బయటపెట్టిన పెంటగాన్ పత్రాల్లోని వివరాల ప్రకారం 1958లో తైవాన్ విలీనానికి పూనుకోవాలని మావో నిర్ణయించారని, దాన్ని గ్రహించిన అమెరికా వెంటనే తన సప్తమ నౌకా దళాన్ని దాడికి వీలైన దూరానికి పంపిందని స్పష్టమౌతోంది.

# మంథన్ గౌరెల్లి ఎంపీటీసీ జ్యోతి అరవింద్ నాయక్ వివాహ కానుక



యాచారం, ఆగస్టు 25(తీన్మార్ న్యూస్): యాచారం మండలం, మంథన్ గౌరెల్లి ఎంపీటీసీ జ్యోతి అరవింద్ నాయక్, కనుక యాదయ్య కూతురు కనుక సంపూర్ణ పెళ్లికి క్వింటాల్ బియ్యం పట్టు చీరను పెళ్లి కానుకగా ఆర్థిక సహాయం చేసి ఓ మేనమామలా తన ఔనత్యాన్ని చాటి చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ జ్యోతి అరవింద్ నాయక్ మాట్లాడుతూ భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు చేరువగా ఉంటానని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కడారి యాదయ్య, తామర రామచారి, పెరుమాండ్ల యాదయ్య, ఏర్ల జంగయ్య, కానుక శ్రీను, రాజు, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు రమావత్ సంతోష్ నాయక్, పటాన్ అఖిల్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ దేవాలయం ప్రతిష్టాపన పునఃర్నిర్మాణం పనులు

**- విరాళము అందజేసిన మర్రి నిరంజన్ రెడ్డి**
**- ఆగపల్లి గ్రామస్థులకు 25,000 వేల రూపాయలు అంధజేత**



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 25(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల మండల పరిధిలోని ఆగపల్లి గ్రామంలో పోచమ్మ దేవాలయం ప్రతిష్టాపన పునఃర్నిర్మాణం కొరకు టీపీసీసీ సబ్యులు ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి శుక్రవారం రోజు రూ.25,000/- వేల రూపాయలు చందా రాసి గ్రామస్థులకు అందజేసారు. ఈ సందర్బంగా మరి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి భక్తితో పాటు మంచి ఆలోచనలు, సంఘ సేవ అలవడేందుకు దేవాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఆధ్యాత్మిక చింతనతో పాటు ప్రజలకు ఆహ్లాదాన్ని ఇచ్చే విధంగా దేవాలయాలను రూపొందించడం అభినందనీయమన్నారు.అలాగే తన సహాయా సహకారాలు ఎప్పుడు ఉంటాయని అన్నారు. ఈ యొక్క కార్యక్రమములో కుల సంఘ పెద్దలు బచ్చలకూర శంకర్, కంబాలపల్లి సాయిలు, దేవయ్య, బచ్చలకూర. చిన్న జంగయ్య, అశోక్, బాబు, ధనంజయ, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కాంగ్రెస్ నేతలు

**- మంత్రి హరీష్ రావు హంగులు ఆర్బాటాల తో శంకుస్థాపన చేసి హాస్పిటల్**
**- కోటి యాభై లక్షలు మాత్రమే కేటాయించడం హాస్యాస్పదం**
**-హాస్పిటల్ కు 20 కోట్లు కేటాయించి, 50 పడకల హాస్పిటల్ గా అప్ గ్రేడ్ చేయాలి**
**- కోదండ రెడ్డి, దండెం రాంరెడ్డి ల డిమాండ్**





ఇబ్రహీంపట్నం, ఆగస్టు 25(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, యాచారం మండలంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాని జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి, టీపిసిసి కార్యదర్శి, ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి, సీనియర్ నాయకులు శుక్రవారం రోజు హాస్పిటల్ ను సందర్శించి పరిశీలించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ నుండి మొదలు పెడితే నాగార్జున సాగర్ వరకు ఉన్న ఒకే ఒక్క ఆసుపత్రి ఇది, యాచారం మండలంలో ఉన్న పరిసర గ్రామాలు వెనుకబడి ఉన్న గ్రామాలు కాబట్టి రోజు 200, నుండి 300 మంది ప్రజలు వచ్చి ఇక్కడ హెల్త్ చెకప్ లు చేయించుకుంటారని, ఇప్పుడున్న బిల్డింగ్ పూర్తిగా శిధిలావస్థలో ఉంది కాబట్టి కొత్త బిల్డింగ్ కి వెంటనే 20 కోట్లు కేటాయించాలని అన్నారు. దాదాపు 60 ఏళ్ళక్రితం నాటిది అని అయితే హాస్పిటల్ ను 50 పడకల హాస్పిటల్ గా అప్ గ్రేడ్ చేయాలని 3 ఏళ్ళక్రితమే కాంగ్రెస్ నేతలు ప్రభుత్వానికి మెమొరాండం ఇచ్చరన్నారు. హరీష్ రావు చెప్పిన ఒక కోటి యాభై లక్షలు దేనికి సరిపోవని అన్నారు. ఎన్నికలకు ఇంకా సమయం ఉంది కాబట్టి 18 నుండి 20 కోట్ల రూపాయలు కేటాయించి, 50 పడకల హాస్పిటల్ గా అప్ గ్రేడ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ పోరాటానికి దిగుతుంది అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి, ఎక్స్ ఎంపీపీ యాచారం మండల్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు దెంది రాంరెడ్డి, ఇబ్రహీంపట్నం మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్, శ్రీదర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి హతిరామ్, భువనగిరి పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నర్సింగ్, వార్డ్ మెంబర్ కాంటేకర్ రాహుల్, మాజీ సేవాదళ్ చైర్మన్ రాంబాబు, తాండ్ర నర్సింహా, మనీష్, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవీయకోణంలో కేసీఆర్ పాలన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

**- వికలాంగుల సంక్షేమానికి రాష్ట్ర సర్కారు కృషి**





ఇబ్రహీంపట్నం, ఆగస్టు 25(తీన్మార్ న్యూస్): మానవీయకోణంలో పరిపాలన సాగిస్తున్న కెసిఆర్ ప్రభుత్వానికి మనమంతా అండగా నిలబడాలని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని భారత్ గార్డెన్స్ లో జరిగిన దివ్యాంగుల పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంచి రెడ్డి కిషన్ రెడ్డి ప్రసంగిస్తూ దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. గత ప్రభుత్వాలు చేయని విధంగా దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత ప్రభుత్వాలు చాలీచాలని పింఛన్లతో ప్రజలను గోసపెట్టాయని, కానీ కేసీఆర్ వారికి కడుపునిండా పథకాలు ఇచ్చి అండగా నిలబడుతున్నారని స్పష్టం చేశారు. ఈ యొక్క కార్యక్రమములో గ్రంధాలయ చైర్మన్ సత్తు వెంకట రమణ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేష్, మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, కౌన్సిలర్లు, వివిధ మండలాల ఎంపిడిఓ లు, సర్పంచులు, ఎంపీటీసీ లు,ప్రభుత్వ అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, లబ్ధిధారులు తధితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులను విస్మరించిన బీఆర్ఎస్ కు తగిన గుణపాఠం చెప్తాం

**- ముదిరాజుల ఓట్లు కావాలి,కానీ సీట్లు ఇవ్వరా**
**- కాంగ్రెస్ పార్టీ శ్రీరంగాపూర్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్సోప్పరి రమేష్**



పెబ్బేరు,ఆగస్టు 25(తీన్మార్ న్యూస్): తెలంగాణ శాసనసభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తమ పార్టీ 115 మంది అభ్యర్థులను ప్రకటించగా అందులో ఒక్క సీటు కూడా ముదిరాజులకు ఇవ్వకుండా ముదిరాజ్ సామాజిక వర్గాన్ని మోసం చేశారని కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ సోప్పరి రమేష్ ముదిరాజ్ నాయకుడు ఒక ప్రకటనలో మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 40% ఉన్న ముదిరాజులను ఓట్ల రూపంలో దండుకోవడం తెలుసు కానీ, శాసనసభ స్థాయిలో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్న ముదిరాజులకు సీట్ ఇవ్వకుండా ముదిరాజుల మనోభావాలను దెబ్బతీశారని రేపు రానున్న ఎన్నికల్లో ముదిరాజులు ఒక ఓటు కూడ బీఆర్ఎస్ కు పడకుండా చూసుకుంటామని తెలిపారు.

# వ్యక్తి అదృశ్యం

**- కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



రామన్నపేట, జూలై 23: మండలంలోని ఎల్లంకి గ్రామానికి చెందిన ఎర్రబెల్లి మధుసూదన్ రెడ్డి చిన్న కొడుకు ఎర్రబెల్లి శ్రీనివాస్ రెడ్డి వయస్సు 30 సంవత్సారాలు, వృత్తి వ్యాపారం, 25వ తేదీ రోజున వ్యాపార పనుల నిమిత్తం మాట్లాడానికి ఉదయం 08:30 గంటల సమయంలో బయటికి వెళ్ళిన వ్యక్తి సాయంత్రం వరకు రాకపోవడంతో కుటుంబ సభ్యుల రామన్నపేట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగిందని, అట్టి పిర్యాదు మేరకు రామన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం. లక్ష్మయ్య కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ-ఏ లోకి మార్చాలి

**- మెప్మా జిల్లా అధ్యక్షులు గుర్రాల బాలకృష్ణ**



ఆలేరు, ఆగస్టు 25(తీన్మార్ న్యూస్): ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ-ఏ లోకి మార్చాలని మెప్మా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గుర్రాల బాలకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని కొలనుపాకలో ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలలోపు రిజర్వేషన్ అంశాన్ని ప్రభుత్వం తేల్చాలని. మెప్మా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 27న హనుమకొండ లోని ఏకశిలా పార్కు దగ్గర చేపట్టిన శాంతియుత నిరాహార దీక్షను పార్టీలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెప్మా జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు ప్రసాద్ ముదిరాజ్ తదితరులున్నారు.

# ఘనంగా భాస్కర్ గౌడ్ జన్మదిన వేడుకలు



రాజాపేట, ఆగస్టు 25(తీన్మార్ న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్, రాజాపేట మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సందిల భాస్కర్ గౌడ్ జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలోని చెల్మెడి ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి, శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షులు ఎడ్ల బాలలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి ప్రవీణ్, మదర్ డైరీ డైరెక్టర్ చింతల పూరి వెంకటరామిరెడ్డి, యువజన నాయకులు పల్లె సంతోష్ గౌడ్, డొంకిన మహేందర్ గౌడ్, మండల ఎస్సీ సెల్ నాయకులు ఎర్ర గోగుల జస్వంత్, కరాటే బాలు, బేడీదా వీరేశం, మాజీ సర్పంచ్ రామిళ్ళ నరేందర్, రాష్ట్ర రజక సంఘం నాయకులు సట్టు తిరుమలేష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు, ఎర్ర గోగుల రాజు, గజ్జల రాజు, జూపల్లి రాములు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలి పెంపుతో ప్రయోజనం




కొత్తగూడెం : కేంద్రం ప్రభుత్వం ఉపాధిహామీ కూలీ వేతనం పెంచుతూ నిర్ణయం తీసుకోవడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 22 మండలాల్లో 2.2 లక్షల జాబ్‌కార్డుదారులకు ప్రయోజనం చేకూరనుంది. జిల్లాలో 4.58 లక్షల మంది ఉపాధి కూలీలున్నారు. యాక్టివ్ జాబ్‌కార్డులు 1.35 లక్షలు ఉండగా, యాక్టివ్ కూలీలు 2.33 లక్షలు ఉన్నారు. పెంచిన వేతనం 1 నుంచి అమల్లోకి రానుండటంతో ఉపాధి కూలీలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది 1 నుంచి వచ్చే ఏడాది మార్చి 31 వరకు ఉపాధి కూలీలకు 56 లక్షల పనిదినాలు కల్పించనున్నారు. గతేడాది 2022-23లో 65లక్షల పనిదినాలు కల్పించారు. సుమారు 9 లక్షల పనిదినాలు కోత ఏర్పడింది. మార్చి 14 నాటికి నూరుశాతం లక్ష్యాన్ని అందుకొని ముందంజలో ఉన్నా ఉపాధి కూలీలకు పనిదినాలను కుదించటం విశేషం.

# ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమం

**– ఏర్పాటు చేసిన తెలంగాణ ఎన్నికల కమిషన్**
**– సద్వినియోగం చేసుకోవాలని తెలిపిన చిట్యాల తహశీల్దార్ గుగులోత్ దశరథ**






నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 25(తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని 01అక్టోబర్ 2023 లోపు దరఖాస్తులు చేసుకోవాలని తెలంగాణ ఎన్నికల కమిషన్ ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రతి బూత్ లెవల్ అధికారి(బి ఎల్ ఓ) లు 2023 ఆగష్టు 26, 27 మరియు సెప్టెంబర్ 02, 03 తేదీలలో ప్రత్యేక క్యాంపెయిన్ తేదీలను అన్ని పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉంటారని చిట్యాల మండల తహశీల్దార్ గుగులోత్ దశరథ ఒక ప్రకటనలో తెలియజేశారు. మిగితా రోజుల్లో అన్ని వివరాలకు బూత్ స్థాయి అధికారి, రెవిన్యూ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులను సంప్రదించాలని, ఇంకా ఏవైనా సందేహాలు ఉన్న 1950 టోల్ ఫ్రీ నెంబర్ కి చేసి వివరాలు తెలుసుకోవచ్చని, ఈ ప్రత్యేక కార్యక్రమంలో వెబ్సైట్ మరియు మొబైల్ యాప్ ద్వారా చేసుకునే అవకాశం ఉన్నదని, ఫారం 6 ద్వారా నూతన ఓటర్ల నమోదు చేసుకోవాలని, ఫారం 8 ద్వారా ఏదైనా సవరణలు ఉంటే సరి చేసుకోవాలని తెలియజేశారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమం

**– ఏర్పాటు చేసిన తెలంగాణ ఎన్నికల కమిషన్**
**– సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ రెవిన్యూ డివిజనల్ అధికారి ఎన్.రవి ప్రకటన**






నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 25(తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని 01అక్టోబర్ 2023 లోపు దరఖాస్తులు చేసుకోవాలని తెలంగాణ ఎన్నికల కమిషన్ ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రతి బూత్ లెవల్ అధికారి(బి ఎల్ ఓ) లు 2023 ఆగష్టు 26, 27 మరియు సెప్టెంబర్ 02, 03 తేదీలలో ప్రత్యేక క్యాంపెయిన్ తేదీలను అన్ని పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉంటారని నల్లగొండ రెవిన్యూ డివిజనల్ అధికారి ఎన్.రవి ఒక ప్రకటనలో తెలియజేశారు. మిగితా రోజుల్లో అన్ని వివరాలకు బూత్ స్థాయి అధికారి, రెవిన్యూ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులను సంప్రదించాలని, ఇంకా ఏవైనా సందేహాలు ఉన్న 1950 టోల్ ఫ్రీ నెంబర్ కి చేసి వివరాలు తెలుసుకోవచ్చని, ఈ ప్రత్యేక కార్యక్రమంలో వెబ్సైట్ మరియు మొబైల్ యాప్ ద్వారా చేసుకునే అవకాశం ఉన్నదని, ఫారం 6 ద్వారా నూతన ఓటర్ల నమోదు చేసుకోవాలని, ఫారం 8 ద్వారా ఏదైనా సవరణలు ఉంటే సరి చేసుకోవాలని తెలియజేశారు.

# బైక్ ను డికొన్న డీసీఎం.....వ్యక్తి మృతి






**– మృతుడు నల్లగొండ దగ్గర దుప్పలపల్లి కి చెందిన వ్యక్తిగా గుర్తింపు**

చిట్యాల, ఆగష్టు 25(తీన్మార్ న్యూస్): డీసీఎం బైక్ డికొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చిట్యాల పట్టణ కేంద్రంలో చోటు చేసుకుంది. ప్రమాదం వివరాలోకి వెళితే శుక్రవారం సాయంత్రం సుమారు 05:30 గంటల ప్రాంతంలో దుప్పలపాటి ప్రదీప్ అనే వ్యక్తి టిఎస్05ఈపి2936 గ్లామర్ బైక్ ను నడుపుకుంటు హైదరాబాద్ వైపు నుండి విజయవాడ వైపుకు నేషనల్ హైవే 65 పై వెళుతుండగా మార్గ మధ్యలో చిట్యాల పట్టణ కేంద్రంలో ఫుట్ బోర్డు వద్ద అదే సమయానికి హైదరాబాద్ వైపు నుండి విజయవాడ వైపు వెల్లుతున్న ఏపీ39యుసి6426 నెంబర్ డీసీఎం ను డ్రైవరు అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ వెనుక నుండి బైక్ ను " డీ " కొట్టగా తీవ్రమైన గాయాలు అయి రక్తపు మడుగులో కొట్టుకుంటున్న వ్యక్తిని వెంటనే చికిత్స నిమిత్తం
108 అంబులెన్స్ ద్వారా నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గ మధ్యలో మరణించినట్టు, మృతుడు నల్లగొండ దగ్గర దుప్పలపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.

# సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





ములుగు, ఆగస్టు 25 (తీన్మార్ న్యూస్): సమీకృత జిల్లా కార్యాలయల సముదాయ కలెక్టరేట్ భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల ప్రక్కన నూతనంగా నిర్మిస్తున్న సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు.
ఈ సందర్భంగా నూతనంగా నిర్మించబోయే కలెక్టరేట్ భవన నిర్మణానికి సంబంధించిన మ్యాప్ ను అందులోని వివరాలను ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్లాబ్, గోడలు, ప్లాస్టరింగ్ నాణ్యత లోపించకుండా అన్ని విధాలుగా సౌకర్యవంతంగా ఉండే విధంగా, వర్షాలు తగ్గుముఖం పట్టినందున పనులలో వేగం పెంచి నిర్ణీత గడువులోగా కలెక్టరేట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కాంట్రాక్టర్, సంభందిత అధికారులను ఆదేశించారు.
కలెక్టర్ వెంట ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ కిషన్ రావు, డి పి ఓ వెంకయ్య, కలెక్టరేట్ ఏఓ ప్రసాద్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, ఆర్ అండ్ బిడి ఈ లు రఘువీర్, వెంకటరమణ, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# బకాయిదారులకు జప్తు నోటీసులు

సూర్యాపేట :ఆస్తి పన్ను వడ్డీ లేకుండా చెల్లించడానికి మూడురోజుల సమయమే ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి వసూలు లక్ష్యాన్ని చేరుకొనేందుకు అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. రూ.లక్షకు పైగా ఆస్తి పన్ను బకాయి పడిన వారికి ఈ నెల 31లోగా చెల్లించాలని నోటీసులు జారీ చేస్తున్నారు. లేకుంటే ఆస్తులు జప్తు చేస్తామని హెచ్చరిస్తున్నారు. నిబంధనల ప్రకారం ఒక ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నును రెండు భాగాలు విభజిస్తారు. మొదటి ఆరు నెలలకు సంబంధించి జులై నెలాఖరులోగా, రెండో ఆరు నెలలకు సం బంధించిన మొత్తాన్ని సెప్టెంబరు చివరలోగా చెల్లించాల్సి ఉంటుంది. నిర్ణీత వ్యవధిలో వాటిని చెల్లించకుంటే తొలి ఆర్థిక సంవత్సరానికి ఆగస్టు 1 నుంచి, రెండో అర్ధ సంవత్సరానికి అక్టోబరు 1 నుంచి 2 శాతం వడ్డీతో పన్ను చెల్లించాల్సి ఉంటుంది. సూర్యాపేట పురపాలికలో రూ.16.5 కోట్లకు రూ.12.30 కోట్లు, తిరుమలగిరి పురపాలికలో 1.48 కోట్లకు రూ.80.20 లక్షలు వసూలు చేశారు. సూర్యాపేట పట్టణంలో మొండి బకాయిదారులపై మున్సిపల్ అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. తొలుత నోటీసులు జారీ చేసి ఇచ్చిన సమయానికి పన్నులు చెల్లించని ఇళ్లు, దుకాణాలు, తాగునీటి నల్లాలను సీజ్ చేస్తున్నారు. అధికారులు ఇప్పటి వరకు 15 నోటీసులు జారీ చేశారు.



# అక్టోబర్1 నాటికి 18 సం.లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**– ఈ నెల 26,27 సెప్టెంబర్ 2, 3 తేదీలలో ప్రత్యేక క్యాంపుల ఏర్పాటు**
**– జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి**



ములుగు, ఆగస్టు 25 (తీన్మార్ న్యూస్): అక్టోబర్ 01, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రెండవ ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల కమిషన్ చేపట్టిందని 1 అక్టోబర్,2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు అగస్టు 21న జారీ చేసిన ముసాయిదా ఓటరు జాబితాపై అక్షేపణలు, అభ్యంతరాలు తీసుకోవడం, అగస్టు 26, 27 మరియు సెప్టెంబర్ 2, 3వ తేదీలలో స్పెషల్ క్యాంపేయిన్ డే లను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి తెలిపారు.
ములుగు నియోజక వర్గానికి చెందిన ముసాయిదా ఓటరు జాబితాను జారీ చేయడం జరిగిందని, ముసాయిదాను పరిశీలించి అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు పూర్తిచేసుకున్న అర్హులైన వారిని ఓటరుగా నమోదు చేసుకునేలా అవకాశం కల్పించడం జరుగుతుందని, జాబితాలో తప్పోప్పుల సవరణ, పేర్లపై ఆక్షేపణలు, అభ్యంతరాలను తెలపడానికి అగస్టు 21 నుండి సెప్టెంబర్ 19 వరకు గడువు ఇవ్వడం జరిగిందని, ఇందుకొరకు అగస్టు 26, 27 మరియు సెప్టెంబర్ 2, 3 తేదీలలో జిల్లా లోని అన్ని పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ క్యాంపేయిన్ డేలను నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్పెషల్ క్యాంపేయిన్ లను నిర్వహించడానికి సంబందిత బుత్ స్థాయి అధికారులు వారి పోలింగ్ కేంద్రాలలో ఉదయం 10.00 గంటల లోగా హాజరు కావాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తిచేసి లాజికల్ ఎర్రర్స్ లేకుండా చూడాలని, పోలింగ్ కేంద్రం పరిధిలో ఉండే ట్రాన్స్ జెండార్, వికలాంగులు ఓటర్లుగా నమోదయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీ లు, జర్నలిస్టులు, జ్యుడీషరి, ఇతర ప్రజాప్రతినిధులు,ముఖ్యమైన వ్యక్తుల వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా బిఎల్ఓ సూపర్ వైజర్లు పరిశీలించి ధృవీకరించి, ధృవీకరణను సమర్పించాలన్నారు. ఈఆర్ఓ లు కనీసం 10 పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వివరాలను ధృవీకరించుకోని జిల్లా ఎన్నికల అధికారిని ధృవీకరణ పత్రాన్ని అందజేయాల్సి ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రం పరిదిలోని విఐపిల వివరాలు జాబితా నుండి తొలగిపోకుండా సరిచూసుకొని ఈఆర్ఓ లు నిర్ధారించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# బిజెపిని ఓడిస్తేనే యువతకు ఉద్యోగాలు

**డివైఎఫ్ఐ అఖిల భారత కార్యదర్శి హిమగ్ని రాజ్ భట్టాచార్య**




హన్మకొండ, ఆగస్టు 25 (తీన్మార్ న్యూస్): దేశంలోని నిరుద్యోగం పెరుగుతున్న బిజెపి ప్రభుత్వం దాన్ని పెంచి పోషిస్తుంది తప్ప యువతకు ఉద్యోగాలు ఇవ్వడంలో విఫలం అయిందని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ అఖిల భారత కార్యదర్శి హిమాగ్ని రాజ్ భట్టాచార్య విమర్శించారు. హనుమకొండ హరిత కాకతీయ హోటల్లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యా ఉపాధి పై రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలోని నిరుద్యోగ యువతకు ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం, ఇచ్చిన హామీని నెరవేర్చలేక పోయిందని, విదేశాల్లో నల్లధనం తీసుకువచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు ఇస్తామని, చెప్పి ఒక్క రూపాయి కూడా వెనక్కి తీసుక రాలేకపోయింది, పెద్ద నోట్ల రద్దుతో దేశానికి ఏమి ఉపయోగం జరగలేదని, జీఎస్టీ వల్ల ప్రజలపై భారాలు పెరిగాయి, ఉపయోగం లేకపోవడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గిందని, కరోనాతో లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాలు కోల్పోయారని, వారిని ఎందుకు ఆదుకోలేకపోయారని, మత ఉద్రిక్తతలను రెచ్చగొడుతూ, బిజెపి రాజకీయం చేస్తుంది తప్ప, యువతకు ఉపయోగ వచ్చే ఏ పని చేయడం లేదని విమర్శించారు. ప్రభుత్వ శాఖల్లో ఏళ్ల తరబడి ఉద్యోగాలు ఖాళీగా ఉన్న వాటిని ఎందుకు భర్తీ చేయడం లేదని, కేంద్ర ప్రభుత్వ విధానాలు కార్పొరేట్ సంస్థలు వ్యక్తులకు లాభం చేకూర్చే విధంగా ఉన్నాయి, పేద ప్రజల ఇబ్బంది పెట్టే పని చేస్తుందని నిత్యవసర వస్తువులను ధరలను అదుపు చేయ లేకుండా పోయిందని, ధరలు పెరుగుతుంటే ఎందుకు చూస్తుందని, ప్రశ్నించారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వంతో యువతకు జరిగింది శూన్యమైన అని, ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ ఇచ్చిన పేపర్ లీకేజీలు తో సరిపుచ్చుకుందని, ఏ ఒక్క నోటిఫికేషన్ సక్రమంగా నిర్వర్తించలేకపోగా కోర్టులో కేసుల్లో పెండింగ్లో పడిపోయాయని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ విధానాలు ఒకటేనని వాటిని ఓడిస్తేనే దేశం లో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. ఉపాధి కోసం జరుగుతున్న ఉద్యమంలో యువత భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్ర సదస్సుకు డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ అధ్యక్షతన వహించారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ మాట్లాడారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వని ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి బషీర్, జి తిరుపతి నాయక్, గడ్డం, రోషన్ బేగం వెంకటేష్, సహాయ కార్యదర్శులు గొడిశాల కార్తీక్, జగన్, కొంటూ సాగర్, డి.సాంబమూర్తి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, కార్యదర్శి దొగ్గెల తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, సహాయ కార్యదర్శులు మంద సురేష్ ఓర్సు చిరంజీవి చిట్యాల విజయకుమార్, జిల్లా నాయకులు మౌనిక, కర్ణాకర్, యువన్, చామంతి శివాని, జంపయ్య, అనీల్ లు పాల్గొన్నారు.

# వృద్ధులకు ఇంటి దగ్గరే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం

**– జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**




వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగష్టు 25(తీన్మార్ న్యూస్): ఓటు వేసేందుకు వయోవృద్ధులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించడానికి కట్టుబడి ఉన్నామని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో వయోవృద్ధుల సంక్షేమ దినోత్సవం సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో ఓటరు అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 80 సంవత్సరాలు దాటిన వృద్ధులకు వారు కోరుకుంటే ఇంటి దగ్గరే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఎన్నికల కమిషన్ కల్పించిందని అన్నారు.
ఓటు విలువ అందరి కంటే వయోవృద్ధులకే బాగా తెలుసు కాబట్టి ఓటింగ్ శాతం పెంచే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. వనపర్తి పట్టణంలో వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. పట్టణంతోపాటు మండలాలలో సైతం రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. వంట చేసుకోడానికి వృద్ధులకు కష్టంగా ఉంటుందని తమ దృష్టికి వచ్చిందని అందువల్ల కమ్యూనిటీ కిచెన్స్ ఏర్పాటు చేసే ఆలోచన ఉన్న ఔత్సాహికులకు సహకరించి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఆరోగ్య సమస్యలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున వయోవృద్ధుల కొరకు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి రక్త పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారి రవిశంకర్ ను ఆదేశించారు. వనపర్తి పట్టణంలో వైద్య పరమైన సౌకర్యాలు మెరుగుగా ఉన్నాయని బస్తీ దౌఖానాలు ఏర్పాటయ్యాయని తెలిపారు. వయోవృద్ధులలో పురుషులు, మహిళలు ఉన్నప్పటికీ మహిళలు వారి సమస్యలను బహిర్గత పరచలేక పోతున్నారని, ఈ విషయంలో వయోవృద్ధుల సంఘం పెద్దలు ఆలోచించాలని జిల్లా కలెక్టర్ కోరారు. వయోవృద్ధులకు కావలసిన భోజన సదుపాయంతో పాటు మిత్రులతో చర్చలు చేసే అవకాశం కాలక్షేపానికి కమ్యూనిటీ స్టేషన్స్ లో రీడింగ్ రూమ్ ల ఏర్పాటు చేయడం ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని అందుకు తన వంతు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో బిడబ్ల్యుఓ రామ మనోహర్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ రవి శంకర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఖుతుబుదీన్, సి సెక్షన్ తాసిల్దార్ రమేష్ రెడ్డి, విద్యాధికారి, వయోవృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

# యాదవ యుద్ధభేరికి తరలిన జిల్లా నాయకులు



భువనగిరి జిల్లా ప్రతినిధి, ఆగష్టు 25(తీన్మార్ న్యూస్): శుక్రవారం నాగోల్ లో జరిగే యాదవ యుద్ధభేరి సభకు విద్యావంతులు వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుమారు 600 మంది నాయకులు తరలి వెళ్లినట్లు విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ తెలిపారు.
చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ జరుగుతున్న "యాదవ యుద్ధభేరిసభ" జరుగుతుందని ఆయన తెలిపారు.
సభను విజయవంతం చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా యాదవ విద్యా వంతుల వేదిక జిల్లా కార్యవర్గానికి, అన్ని మండలాల అధ్యక్షులు, కార్యదర్శులకు అనుబంధ సంఘాల నాయకులకు, యాదవ కులస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఓటరు జాబితా ప్రతేక సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమం

- ఏర్పాటు చేసిన తెలంగాణ ఎన్నికల కమిషన్
- సద్వినియోగం చేసుకోవాలని ప్రకటన
- జాయింట్ కలెక్టర్ తో టేలికాన్ఫరెన్స్
- పాల్గొన్న రామన్నపేట తహశీల్దార్ సి.లాల్ బహదూర్, సిబ్బంది



భువనగిరి జిల్లా ప్రతినిధి, ఆగష్టు 25(తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని 01అక్టోబర్ 2023 లోపు దరఖాస్తులు చేసుకోవాలని తెలంగాణ ఎన్నికల కమిషన్ ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రతి బూత్ లెవల్ అధికారి(బి ఎల్ ఓ) లు 2023 ఆగష్టు 26, 27 మరియు సెప్టెంబర్ 02, 03 తేదీలలో ప్రత్యేక క్యాంపెయిన్ తేదీలను అన్ని పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉంటారని రామన్నపేట మండల తహశీల్దార్ సి.లాల్ బహదూర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. నకిరేకల్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి తో జరిగిన టేలి కాన్ఫరెన్స్ లో ఈ ప్రత్యేక కార్యక్రమంలో బి ఎల్ వో లు దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు. ఈ దరఖాస్తులు పైలు స్పష్టంగా విచారణ జరిపి, నివేదికలు, నోటీసులు, ఉత్తర్వులు మెయింటైన్ చేసి ఎన్నికలకి సమయానికి సిద్దంగా ఉండాలని తెలిపారు. మిగితా రోజుల్లో అన్ని వివరాలకు బూత్ స్థాయి అధికారి, రెవిన్యూ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులను సంప్రదించాలని, ఇంకా ఏవైనా సందేహాలు ఉన్న 1950 టోల్ ఫ్రీ నెంబర్ కి చేసి వివరాలు తెలుసుకోవచ్చుని,

ఈ ప్రత్యేక కార్యక్రమంలో వెబ్సైట్ మరియు మొబైల్ యాప్ ద్వారా చేసుకునే అవకాశం ఉన్నదని, ఫారం 6 ద్వారా నూతన ఓటర్ల నమోదు చేసుకోవాలని, ఫారం 8 ద్వారా ఏదైనా సవరణలు ఉంటే సరి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అసిస్టెంట్ ఎన్నికల అధికారి ఎండీ అజామ్ ఖాన్, వివిధ గ్రామాల బి ఎల్ వో లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దర్జాగా మట్టి మాఫియా....

- ఆగ్రహించిన గ్రామస్తులు



నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 25(తీన్మార్ న్యూస్): అక్రమంగా చెరువు నుండి మట్టిని తరలిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు శుక్రవారం మధ్యాహ్నం మూకుమ్మడిగా చెరువు వద్దకు చేరుకుని జేసీబీలను, టిప్పర్లను అడ్డుకొని నిరసన తెలిపారు.

చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో పిరుదు కుంట సుమారు 30 ఎకరాలకు పైగా విస్తరించి ఉంది. ఈ కుంటలోని సారవంతమైన నల్ల రేగడి మట్టిని గ్రామ రైతులు తమ పంట పొలాలలో పోయించుకొని భూములను సారవంతం చేసుకునేవారు.

అంతేకాకుండా ఈ చెరువులో ప్రతి ఏడాది ఉపాధి హామీ పథకం కింద పూడికతీత పనులు చేపట్టేవారు. అయితే గత నెలలో ఈ కుంటలో నుండి మట్టిని తరలించేందుకు ఒక కాంట్రాక్టర్ గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని మచ్చిక చేసుకొని మట్టిని తరలించేందుకు పూనుకున్నాడు. ఈనెల 17న రాత్రి గ్రామస్తులు నిద్రిస్తున్న సమయంలో చెరువు మట్టిని హైదరాబాద్ సమీపంలో నిర్వహిస్తున్న ఇటుక బట్టీల కు తరలించడం ప్రారంభించారు. ఇది గ్రామస్తుల దృష్టికి రావడంతో వెంటనే గ్రామస్తులు వాహనాలను నిలిపివేశారు.

**పాలకవర్గాన్ని నిలదీసిన గ్రామస్తులు:**

చెరువులో మట్టి తవ్వకాన్ని గ్రామస్తులు నిలిపివేసిన విషయం తెలుసుకున్న కాంట్రాక్టర్ గ్రామానికి వచ్చి తాను ప్రభుత్వ అధికారులతో అనుమతి తీసుకుని మట్టిని తరలిస్తున్నానని గ్రామస్తులతో తెలుపగా, గ్రామస్తులు ఆగ్రహించి గ్రామపంచాయతీ వద్ద పాలకవర్గాన్ని నిలదీశారు. పంచాయతీ పాలకవర్గం కూడా కాంట్రాక్టర్ తో చేతులు కలిపి చెరువు మట్టిని తరలించేందుకు సహకరిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. పంచాయితీ పాలకవర్గం

గ్రామస్తులకు నచ్చచెప్పే ప్రయత్నం చేసినప్పటికీ గ్రామస్తులు ఆగ్రహించి వాహనాలను నిలిపివేశారు. అనంతరం కొద్ది రోజులు గడువు ఇచ్చి తిరిగి శుక్రవారం మధ్యాహ్నం చెరువులో మట్టిని తరలించడం ప్రారంభించడంతో మట్టి లోడ్ చేసిన వాహనాలను నిలిపివేశారు.

అంతేకాకు ండా సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, కాంట్రాక్టర్ లతో వాగ్వాదానికి దిగారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ఇరువర్గాలను సర్దిచెప్పి చెరువు మట్టి తవ్వకాలను నిలుపివేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు.

# డిండి మండలానికి చెందిన గిరిజన నాయకులకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలి

- సుధీర్ నాయక్



దేవరకొండ, ఆగస్టు 25(తీన్మార్ న్యూస్): నియోజకవర్గంలోని డిండి మండలానికి చెందిన గిరిజన నాయకులకు టిఆర్ఎస్ గాని, కాంగ్రెస్ గాని,బిజెపి గాని బీఎస్పీగాని ఏపార్టీ అయినా దిండి మండలానికి చెందిన కార్యకర్తలకు దేవరకొండ ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని సుధీర్ నాయక్ డిమాండ్ చేశారు. దేవరకొండ నియోజకవర్గంకి గిరిజన రిజర్వేషన్ ఏర్పడినప్పటి నుండి దేవరకొండ మండలానికి చెందినటువంటి నాయకులకే అన్ని పార్టీలు టికెట్లు కేటాయించడం జరుగుతుంది కాబట్టి ఇప్పటి నుండి అయినా ఢిల్లీ మండలానికి చెందినటువంటి నాయకులకు పార్టీ అభ్యర్థులుగా గుర్తించి పార్టీల టికెట్టు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

# అభివృద్ధిపై బహిరంగ చర్చకు ఎమ్మెల్యే చిరుమర్తి సిద్ధమా..?

- బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రియదర్శిని మేడి సవాల్!
- రామన్నపేట మండల కేంద్రంలో బీఎస్పీ కార్యాలయం ప్రారంభం..
- అతిథిగా రాష్ట్ర మహిళా కన్వీనర్ నర్రా నిర్మల హాజరు





నకిరేకల్ ప్రతినిధి, ఆగష్టు 25(తీన్మార్ న్యూస్): సంక్షేమ పథకాలను ఆశ చూపి బిఎస్పి పార్టీ లోకి చేరికలు జరగకుండా కేవలం సొంత పార్టీ కార్యకర్తలకు మాత్రమే సంక్షేమ పథకాలను వర్తింప జెస్తామని ప్రజలను భయపెట్టి బిఆర్ఎస్ పార్టీ లోకి చేర్చుకోవడం ఎమ్మెల్యే చేతకాని తనానికి నిదర్శనం అని బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని అన్నారు. రామన్నపేట మండల కేంద్రంలో బీఎస్పీ కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని రిబ్బన్ కట్ చేసి కార్యాలయానికి ప్రారంభించారు. అనంతరం నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ మహనీయుల ఆశయాల సాధన, అంబేద్కర్ ఆలోచన విధానాలు, బీఎస్పీ వ్యవస్థాపకులు మాయావతి నాయకత్వంలో రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో నకిరేకల్ లో బీఎస్పీ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అందరి తెలంగాణ నేడు కొందరి తెలంగాణ గా మారిందని ఆరోపించారు. ఇటీవల ప్రకటించిన బిఆర్ఎస్ జాబితాలో 52 శాతం ఉన్న బీసీలకు 22 శాతం, 10 శాతం ఉన్న ఓసీలకు 50 శాతం సీట్లు కేటాయించడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్ర మహిళా కన్వీనర్ నర్రా నిర్మల మాట్లాడుతూ పథకాలను ఆశ చూపి ఓట్ల రాజకీయం చేస్తున్న నేతలకు వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన సమాధానం చెబుతారని అన్నారు.

జిల్లా ఇంచార్జి ఆదిమల్ల గోవర్ధన్ మాట్లాడుతూ స్వలాభం కోసం పార్టీలు మారుతున్న నాయకులకు ప్రజలే బుద్ధి చెపుతారు అని అన్నారు. బీఎస్పీ మండల అధ్యక్షులు మేడి సంతోష్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఉపాధక్షులు కోడి భీమ ప్రసాద్, ఈసీ మెంబర్ గ్యార మారయ్య, నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ ఉపాధక్షులు పావిరాల నర్సింహా యాదవ్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ మర్రి శోభ, చిట్యాల మండల అధ్యక్షులు గ్యార శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి నకరికంటి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# బలప్రదర్శనకు దిగిన తుమ్మల

- 2000 కార్లతో భారీ ర్యాలీ - అభిమానులకి అభివాదం చేస్తూ ముందుకు సాగిన ర్యాలీ










కూసుమంచి, ఆగస్టు 25(తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ సీటు ఆశించి భంగపడ్డ తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం హైద్రాబాద్ నుండి ఖమ్మం జిల్లాకు వస్తున్న సందర్భంగా ఆయన అభిమానులు ఎదురేగి కూసుమంచి మండలం, నాయకన్ గూడెం గ్రామం ఖమ్మం జిల్లా సరిహద్దు దగ్గర ఆయనకు భారీ ఎత్తున స్వాగతం పలికారు. 2000 పైగా కార్లు, మోటార్ సైకిళ్ళు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. దారి పొడవునా అభిమానులకి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా తుమ్మల అభిమానులు జై తుమ్మల నినాదంతో హెూరెత్తించారు. అయితే అభిమానులు ఏర్పాటు చేసిన జెండాపై తుమ్మల నాగేశ్వరరావు బొమ్మ తప్ప కెసిఆర్ బొమ్మ ఎక్కడ కనిపించలేదు అలాగే గులాబీ జెండా ఒక్కటి అంటే ఒక్కటి కూడా అభిమానుల చేతిలో లేకపోవడం విశేషం.

**కాంగ్రెస్ జెండాతో తుమ్మల అభిమాని..**

తుమ్మల ర్యాలీలో కాంగ్రెస్ జెండాతో ఒక అభిమాని మొత్తం కలియతిరిగి జై కాంగ్రెస్ జై తుమ్మల అంటూ నినాదం చేశాడు. అయితే కొంత మంది అయన అభిమానులు జెండాను తీసివేయాలి కోరారు. తుమ్మల నాగేశ్వరరావు నిర్ణయం తీసుకునే వరకు కొంత సహనంతో ఉండాలని సూచించారు. కొంత సేపు కాంగ్రెస్ జెండాను పక్కన పెట్టిన యువకుడు మరల కాంగ్రెస్ జెండాతోనే ర్యాలీలో సాగాడు.

**అభివాదం చేస్తూ సాగిన తుమ్మల..**

70 సంవత్సరాలకు దగ్గర ఉన్న తుమ్మల నాయకన్ గూడెం గ్రామం నుండి ఖమ్మంలోని గొల్లగూడెం వరకు అభివాదం చేస్తూ కనపడిన ప్రతి ఒక్కరికీ దండం పెడుతూ నవ్వుతూ సాగారు. మరోపక్క ఆయన తనయుడు తుమ్మల యుగంధర్ ర్యాలీ మొత్తాన్ని దగ్గర ఉండి నడిపించాడు.

**పాలేరు నుండే పోటీలో...?**


పాలేరు నుండే పోటీలో తుమ్మల ఉండనునట్లు తనయుడు తుమ్మల యుగంధర్ తెలిపారు. అయితే ఏపార్టీ నుండి అనేది మాత్రం త్వరలోనే నిర్ణయం ఉంటుందని అప్పటి వరకు ఓపిక పట్టాలని అన్నారు. అయితే తుమ్మల నాగేశ్వరరావు ఏ నిర్ణయం తీసుకుంటారు అని అభిమానులు ఎదురుచూస్తున్నారు

# నిబంధనలకు విరుద్ధంగా ఒండ్రుమట్టి తరలింపు



మహబూబ్నగర్ : పెద్ద చెరువు ఒండ్రుమట్టితో దందా జోరుగా సాగుతోంది. రైతులకు ఉచితంగా మట్టి ఇస్తున్నామని చెబుతూ ఇట్టుక బట్టీలకు, కర్వేన ప్రాజెక్టుకు తరలిస్తున్నారు. కొన్ని రోజులుగా టిప్పర్లు, ఎక్సవేటర్లు పెట్టి యథేచ్ఛగా ఒండ్రును తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రతి రోజు మొత్తం 40 టిప్పర్లలో 9,600 క్యూబిక్ మీటర్ల నల్లమట్టి తరలుతోంది. బయట మార్కెట్లో క్యూబిక్ మీటర్ మట్టి ధర రూ.వెయ్యి పలుకుతోంది. ఈ లెక్కన నిత్యం రూ.లక్షల్లో గుత్తేదారులు సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు మాత్రం రైతులకు ఉచితంగా ఒండ్రుమట్టి ఇస్తున్నట్లు చెబుతున్నా ఎక్కడా కూడా అందుతున్న దాఖలాలు కనిపించడం లేదు. అధికారుల కళ్లెదుటే ఈ దందా సాగుతున్నా.. ఒక్కరు కూడా పట్టించుకోక పోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధానంగా వీటిని పర్యవేక్షించాల్సిన జలవనరులశాఖ చూసీచూడనట్లు వ్యవహరిస్తుం డడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.సీనరేజీ ఛార్జీలు ఎక్కడ.. : సాధారణంగా చెరువుల నుంచి ఒండ్రుమట్టిని వ్యాపారులకు తరలించాలంటే జలవనరుల శాఖ అనుమతి తప్పని సరిగా ఉండాలి. ప్రైవేటు వ్యాపారులకు ఈ మట్టిని తరలిస్తే సీనరేజీ ఛార్జీలు వసూలు చేయాలి. ఈ చెరువు నుంచి ఎక్కడికి నల్లమట్టిని తరలించాలి? ఏ వాహనంలో తరలిస్తున్నారు? దూరం ఎంత ఉంటుంది? చెరువులో ఎంత లోతు మేర ఒండ్రును తవ్వాలి? ఎన్ని క్యూబిక్ మీటర్ల లోతు వరకు తీయాలి? ఇవన్నీ మట్టిని అనుమతిచ్చే పత్రాల్లో ఉండాలి.

# నిబంధనలకు నీళ్లు.. అక్రమ నిర్మాణాలు



నిర్మల్ :జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత వ్యాపార, వాణిజ్యపరంగా అభివృద్ధి చెందుతోంది. పల్లె ప్రజలు పట్నం'దారి' పట్టడంతో ఇళ్ల నిర్మాణాలు జోరందుకున్నాయి. భవన నిర్మాణ అనుమతి విషయంలో ప్ర భుత్వం టీఎస్–బీపాస్ అమలులోకి తీసుకొచ్చినా.. అందుకు విరుద్ధంగా కొనసాగుతున్నాయి. ఫిర్యాదులు వచ్చిన వాటిపై దృష్టి సారిస్తున్న 'పుర' అధికారులు మిగతా వాటిని పట్టించుకోవడం లేదు. ఇళ్ల అనుమతుల పరిశీలనకు వెళ్తున్న టాస్క్ఫోర్స్ అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు ఉండటంతో ఈ అనుమతి లేని నిర్మాణాలు జోరందుకున్నాయి. ఇంటి నిర్మాణ అనుమతుల నిబంధనలు కఠినతరం చేయ డంతో కొంతమంది అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నట్లు స్పష్టమవుతోంది. నిర్మాణ అనుమతులు ఆన్లైన్ చేయడంతో చాలా మంది దరఖాస్తులు చేసుకునేందుకు ముందుకురావడం లేదు. ఆదర్శ నగర్, సోఫినగర్, రాంనగర్, అస్రానగర్, గాయత్రినగర్, ప్రియదర్శిని నగర్,శాస్త్రినగర్, విద్యానగర్, శాంతినగర్, తదితర ప్రాంతాల్లో నిబంధనలకు తూట్లు పొడుస్తూ అడ్డగోలు నిర్మాణాలు చేస్తున్నారు. పట్టణ ప్రణాళికకు విరుద్ధంగా నిర్మిస్తున్నా అధికారులు చూస్తూ ఉండిపోవడం గమనార్హం. నిబంధనల ప్రకారం వందగజాల స్థలంలో నిర్మిస్తే పదిశాతం స్థలం మున్సి పాల్టీకి కేటాయించాలి. భవనాలకు సెట్బ్యాక్ ఎక్కడా అమలవుతున్న దాఖలాలు లేవు. పట్టణాల్లో దుకాణ సముదాయాలన్నీ సెట్బ్యాక్ (ముందు కొంతస్థలం) లేకుండానే నిర్మిస్తున్నారు. భవనానికీ భవనానికి మధ్య మీటరు నుంచి మీటరున్నర వరకు ఖాళీస్థలం వదలాల్సి ఉండగా ఎవరూ దీనిని పాటించడం లేదు. బహుళ అంతస్తుల విషయంలోనూ జిల్లా ఏర్పడకముందు కేవలం పదిలోపు ఉంటే ఇప్పుడు 50కి పైగా ఉన్నాయి. 'పుర' అధికారుల లెక్కల ప్రకారం 35 వాటికి అనుమతులు ఉండగా.. మిగతావి అనుమతులకు దరఖాస్తులు చేసుకున్నవే అయినా వాటి నిర్మాణాలు జరిగాయి. భవనం చుట్టూ అగ్నిమాపక వాహనం వెళ్లడానికి వీలుగా వీటిని నిర్మించాల్సి ఉన్నా.. ఇక్కడున్న వాటిల్లో ఖాళీ స్థలం వదలకపోవడంతో అగ్నిమాపక వాహనం వెళ్లదు. చాలా ప్రాంతాల్లో నిర్మిస్తున్న అపార్ట్మెంట్లకు వెళ్లే రహదారులపై ఒక ట్రాక్టరు వస్తే మరొకటి వెళ్లలేని పరిస్థితి. కొంతమంది స్థిరాస్తి వ్యాపారులు తప్పుడు ధ్రువపత్రాలతో అనుమతులు తెచ్చుకున్నా అడ్డుకోవాల్సిన స్థానిక ప్రజాప్రతినిధులు, 'పుర' అధికారులు పట్టించుకోవడంలేదు. పట్టణ శివారు ప్రాంతంలో అధికార పార్టీకి చెందిన ఓ నేత బహుళ అంతస్తుల నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా చేపడ్తున్న విషయం అధికారులకు తెలిసినా ఆ నిర్మాణం రాజకీయ నేతది కావడంతో మిన్నకుండిపోయారు. మంచిర్యాలరోడ్లో రెండు బహుళ అంతస్తుల నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా చేపట్టినట్లు అధికారులు గుర్తించినా వాటిపైతీసుకోలే దు. నాలుగు అంతస్తుల వరకు అనుమతులు పొంది వేశారు. ప్రియ దర్శినినగర్, ఈద్గాం, ఆదర్శనగర్, దివ్యనగర్, శాంతిన గర్, విద్యా నగర్, మంజులాపూర్, విజయనగర్ కాలనీ, తదితర ప్రాంతా ల్లోనూ అనుమతులుతీరు ఉంటే నిర్మాణాలు మరో తీరు చేపట్టారు. రెండతస్తుల నిర్మాణాలకు అనుమతులు తీసుకుని నాలుగైదు నిర్మించారు.

# పోషకాల బియ్యం.. పింపిణీకి సిద్ధం



భైంసా:పేద ప్రజలలు వివిధ పోషకాల లోపంతో బాధపడుతున్నారు. ప్రధానంగా ఇనుము, ఫోలిక్ ఆమ్లం, బీ–12విటమిన్ లోపంతో ఆనారోగ్యం పాలవుతున్నారు. ఈ పోషకాల లోపాన్ని అధిగిమించేందుకు ప్రభుత్వం వివిధ చర్యలు చేపడుతుంది. ప్రతి నెలా చౌక దుకాణాల ద్వారా వారికి అందజేస్తున్న చౌక బియ్యానికి పోషకాలను ఫోర్టిఫైడ్ రైస్ కర్నెల్స్(ఎఫ్ఆర్కే) రూపంలో కలిపి ఎటువంటి అదనపు ఛార్జీలు వసూలు చేయకుండా అందించేందుకు నిర్ణయించింది. దశల వారీగా ఇదివరకే పలు జిల్లాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. అందులో భాగంగా నిర్మల్ జిల్లాలో నుంచి దీన్ని అమలు చేయనున్నారు. ఇందుకోసం జిల్లాలోని ఎమ్మెల్ఎస్ (మండల్ లెవల్ స్టాక్) కేంద్రాలకు పోషకాలు కలిపిన బియ్యం చేరవేయగా నిర్వహణాధికారులు ఆయా చౌకధరల దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. ఎప్పటిలాగే రూపాయికి కిలో బియ్యం చొప్పున ఒక్కొక్కరికి ఆరు కిలోలు అందజేయనున్నారు. బలవర్ధక ముడి పదార్థం. ఇనుము, ఫోలిక్ ఆమ్లం, విటమిన్ బీ–12 వంటి పోషకాలతో బియ్యం ఆకృతిలో ఉండే (కర్నెల్స్)గింజలను తయారు చేస్తారు. వాటిని బియ్యం మిల్లులకు అందజేసి బియ్యంలో 1 శాతం కలిపేలా చూస్తారు. మిల్లు యాజమాన్యాలు మరాడించిన బియ్యంలో కర్నెల్స్ కలిపి ప్రభుత్వ గోదాంలకు చేరవేస్తారు. అక్కడి నుంచి ఎమ్మెల్ఎస్ కేంద్రాలకు, తదనంతరం చౌక దుకాణాల ద్వారా పేదలకు అందజేస్తారు.

# ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు తీసుకుంటున్నారా..



కరోనా మహమ్మారి వెలుగులోకి వచ్చిన తర్వాత.. ఔషధాలకు డిమాండ్ పెరగడంతో పాటు.. వినియోగం కూడా గణనీయంగా పెరిగింది. ఏ చిన్న వ్యాధులు వచ్చినా.. తేలికపాటి జ్వరం లేదా దగ్గు .. జలుబు ఇలా చిన్న చిన్న రోగాలకు కూడా వెంటనే మందులను తీసుకోవడానికి ఆసక్తిని చూపిస్తున్నాడు. నివారణ కోసం మెడికల్ స్టోర్‌కు వెళ్లి మందులను తెచ్చుకుంటాడు. మెడికల్ షాప్ లో చాలా మందులు అందుబాటులో ఉన్నందున.. ఎక్కువ మంది వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా చాలా రకాల మందులు, యాంటీబయాటిక్‌లను సులభంగా కొనుగోలు చేస్తున్నారు. అయితే ఇలా మెడిసిన్స్ కొనుగోలు చేయడం ప్రాణాంతకం అని కూడా ఎప్పటి నుంచో వైద్యులు హెచ్చరిస్తున్నారు. సరైన కారణం లేకుండా మందులు తీసుకోవడం వల్ల కిడ్నీ ఫెయిల్యూర్ తో పాటు అనేక రకాల సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇది యాంటీబయాటిక్ నిరోధకతకు కూడా దారితీస్తుంది. ఇది ప్రమాదకర పరిస్థితి. ఈ విషయమై వైశాలి మ్యాక్స్ హాస్పిటల్ ఇంటర్నల్ మెడిసిన్ విభాగం డాక్టర్ పంకజ చౌదరి %ుజ%9 భరతవర్ష్‌తో మాట్లాడారు. కారణం లేకుండా మందులు తీసుకోవడం వల్ల ప్రజలు యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ బారిన పడుతున్నారని అన్నారు.

ఈ సమస్యతో బాధపడుతున్న చాలా మంది రోగులు తన వద్దకు వస్తున్నారని చెప్పారు. యాంటీబయాటిక్ నిరోధకత కారణంగా, మందులు శరీరంలో వ్యాధిని కలిగించే బ్యాక్టీరియాపై ప్రభావం చూపవని తెలిపారు. శరీరంలో ఉండే బాక్టీరియా పదే పదే మందులను తీసుకోవడం ద్వారా ఔషధాలకు వ్యతిరేకంగా తమ రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవడం వల్ల ఇది జరుగుతుంది. క్రమంగా మెడిసిన్స్ రోగాల నివారణపై పని చేయడం మానేస్తాయని.. అటువంటి పరిస్థితిలో, రోగికి చికిత్స చేయడం సవాలుగా మారుతుందన్నారు. రెగ్యులేటరీ బాడీలు కౌంటర్‌లో మందులకు సంబంధించి చట్టాలను రూపొందించాలని డాక్టర్ పంకజ్ కోరుతున్నారు. వైద్యుల సలహా లేకుండా రోగికి కొన్ని రకాల మందులు ఇవ్వవద్దని డాక్టర్ పంకజ్ సూచిస్తున్నారు. ఎందుకంటే శరీరానికి చాలా హాని కలిగించే అనేక మందులు ఉన్నాయి.. అయితే మెడికల్ స్టోర్‌లో ఇలాంటి మెడిసిన్స్ చాలా సులభంగా లభిస్తున్నాయి. చాలా మంది ప్రిస్క్రిప్షన్ లేకుండా కొన్ని ఇంజెక్షన్లు లేదా దగ్గు సిరప్‌లను కొనుగోలు చేయడం సర్వసాధారణంగా మారిపోయింది. ఔషధాల వల్ల వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే ఆ ఔషధాన్ని ఎక్కువ మోతాదులో తీసుకున్నా.. లేదా శరీర తత్వానికి సరిపడని మందులు తీసుకున్నా కిడ్నీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని సీనియర్ వైద్యుడు డాక్టర్ అజయ్ సింగ్ వివరిస్తున్నారు. ఒక వ్యక్తి చాలా కాలం పాటు వైద్యుల పర్యవేక్షణ లేకుండా మందులు తీసుకుంటే, చాలా సందర్భాలలో మూత్రపిండాల వైఫల్యం, తీవ్రమైన అలెర్జీలు కూడా వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఈ రోజుల్లో తేలికపాటి జ్వరం లేదా తలనొప్పి వచ్చినప్పుడు ప్రజలు యాంటీబయాటిక్స్ తీసుకోవడం సర్వసాధారణంగా మారిపోయింది. చాలా మంది ప్రజలు ఈ మందులను ఎల్లప్పుడూ తమ వద్ద ఉంచుకుంటారు. కొంచెం ఇబ్బంది ఏర్పడితే చాలు వెంటనే పెయిన్ కిల్లర్స్ తీసుకోవడం ప్రారంభిస్తారు. ఇలా చేయడం ఒకొక్కసారి ప్రాణాపాయానికి కారణం కూడా అవుతుందని.. కనుక పెయిన్ కిల్లర్స్ ను వైద్యుల సలహాతో మాత్రమే తీసుకోవాలని సూచిస్తున్నారు.

# గజ్నేర్ అభయారణ్యం విశేషాలు..

ఎడారి ప్రాంతం రాజస్థాన్‌లో దాగిన వన్యప్రాణుల అభయారణ్యం గజ్నేర్ అభయారణ్యం. భారతదేశంలో చిరుతలను ప్రవేశపెట్టడానికి ప్రతిపాదించబడిన అడవులలో ఇది కూడా ఒకటి. ఒక చిన్న కొండపై ఉన్న గజ్నేర్ వన్యప్రాణుల అభయారణ్యం దట్టమైన పచ్చటి అటవీ ప్రాంతంతో వృక్షజాలం మరియు జంతుజాలం సమృద్ధిగా ఉన్న ప్రకృతిసిద్ధ ప్రదేశం. రాజస్థాన్‌లోని బికనీర్ నుండి 37 కిలోమీటర్ల దూరంలో ఉంది గజ్నేర్ వన్యప్రాణుల అభయారణ్యం. గజ్నేర్ ప్యాలెస్ సమీపంలోని గజ్నేర్ సరస్సు ఒడ్డున ఆకర్షణీయ పర్యాటక ప్రదేశంగా ప్రసిద్ధి చెందింది. ఇది రాజస్థాన్‌లోని ప్రఖ్యాత వన్యప్రాణుల అభయారణ్యాలలో ఒకటి మరియు బికనీర్ పర్యటనలో తప్పనిసరిగా చేర్చవలసిన ప్రదేశాలలో ముందుస్థానంలో నిలిచేది. ఈ అభయారణ్యం గతంలో బికనీర్ మహారాజా శ్రీ గంగా సింగ్ వేట ప్రాంతంగా ఉపయోగించబడింది. అభయారణ్యంలో ఒక అందమైన సరస్సు కూడా ఉంది. ఇక్కడ నివసించే జంతువులు తమ దాహాన్ని తీర్చుకోవడానికి కేంద్రంగా ఇక్కడి సరస్సు పేరుగాంచింది. ఎడారి ప్రాంతం నడిబొడ్డున..:గజ్నేర్ వన్యప్రాణుల అభయారణ్యం గురించి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకునేందుకు ఇక్కడికి వచ్చే సందర్శకులు ఎక్కువ ఆసక్తి చూపుతారు. ఎడారి ప్రాంతం నడిబొడ్డున ఉన్నందున ఇది అరుదైన వన్యప్రాణుల అభయారణ్యంగా చెప్పుకోబడుతోంది. అడవి కోళ్లు, జింకలు, చింకారాస్, బ్లాక్ బక్స్, ఎడారి నక్కలు మరియు అడవి పందులు వంటి జాతులు ఈ ఎడారి అడవిలో కనిపించే కొన్ని సాధారణ జాతులుగా గుర్తించబడ్డాయి.



ఆ అడవి మధ్యలో ఒయాసిస్‌లా పనిచేసే సహజమైన సరస్సు జంతువులు ఎడారి వేడి నుండి ఉపశమనం పొందటానికి సహకరించే ప్రదేశం. ఈ సరస్సు వేల సంఖ్యలో నీటి పక్షులను ఆకర్షిస్తుంది. వీటిలో ఇంపీరియల్ సాండ్ గ్రౌస్, ఇండియన్ హౌబారా బస్టర్డ్స్, వాటర్ ఫౌల్స్‌తోపాటు అనేక రకాల వలస పక్షులు కనిపిస్తాయి. చుట్టూ పచ్చని తోటలు, చెట్లతో కూడిన అడవులు జీవితంలో మర్చిపోలేని అనుభూతులను అందిస్తాయి.

ఎన్నో జీవిత పోరాటాలను చూపిస్తుంది..: ఈ ఎడారి అడవికి వెళ్లడం వల్ల జంతువులు జీవించడం, ఎడారిలో నివసించడం ఎంత కష్టమో కనులారా వీక్షించవచ్చు. జంతువులు క్లిష్టమైన వాతావరణాన్ని మరియు సీజన్‌ను బట్టీ వృక్షసంపద తరుగుదల సమయంలో ఇక్కడి జీవన పోరాటం పర్యాటకులకు ఎన్నో జీవిత పోరాటాలను చూపిస్తుంది. ఇక్కడి సందర్శనలో ఎక్కువ దూరం కాలినడకన వెళ్లాల్సి ఉంటుంది. అంచేత దృఢమైన బూట్లను ధరించడం మంచిది. కెమెరాలను లోపలికి తీసుకెళ్లడానికి కెమెరాకు టిక్కెట్ తీసుకోవాల్సి ఉంటుంది. అత్యవసర సమయంలో అవసరమైన మెడికల్ కిట్‌ను వెంట తీసుకెళ్లాలి.

# పుస్తకాలే దారిదీపాలు..

గ్రంథాలయం.. ఒకదానికొకటి పేర్చబడిన పుస్తకాల దొంతరలు, అలమరలు కాదు. మానవ చరిత్ర గమనాన్ని మార్చగల సామర్థ్యం ఉన్న జ్ఞాన భాండాగారం. విమర్శనాత్మక ఆలోచనల ఉద్దీపన. బ్రిటీష్ మ్యూజియం లైబ్రరీ లేకుండా కార్ల్‌మార్క్స్‌ను, స్విట్జర్లాండ్ జెనీవా లైబ్రరీ లేకుండా లెనిన్‌ను అర్థం చేసుకోలేమంటేనే గ్రంథాలయాల పాత్ర ఎంత గొప్పదో అర్థమౌతుంది. మనదేశంలో లాలా లజపతిరారు 1920ల్లో జాతీయ కాలేజీ స్థాపనలో భాగంగా స్థాపించిన 'లాహెూర్ ద్వారకా దాస్' లైబ్రరీ ప్రస్తావన లేకుండా భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, భగవతీ చరణ్ వోహ్రా, ధన్వంతి, ఎహసాన్,




దుర్గాదాస్ ఖన్నా, యశ్‌పాల్ వంటి విప్లవకారులను అర్థం చేసుకోవడం కష్టం.అక్కడ కనిపించే పుస్తకాల దొంతరలు జాతీయవాదం, మార్క్సిజం, సోషలిజం, రష్యన్ విప్లవం, ఐరిష్ స్వాతంత్ర్య ఉద్యమం వంటి ఇతర అంశాలను విశదీకరిస్తూ భగత్‌సింగ్, అతని సహచరుల భావజాలాన్ని కొత్త రూపంలో ఆవిష్కరించడంలో నిర్ణయాత్మక పాత్ర పోషించాయి. అలా విస్తృత విప్లవ ఉద్యమ బీజం ఆ గ్రంథాలయంలోనే నాటుకొంది. కార్మికవర్గ పత్రిక 'క్రాంతి'కి సంపాదకత్వం వహించిన ప్రస్తుత ఉత్తరప్రదేశ్ కార్మికవర్గ నాయకుడిగా ఉన్న రాజారామ్ శాస్త్రి భగత్‌సింగ్, అతని సహచర మిత్రులు నేషనల్ కాలేజీ విద్యార్థులుగా ఉన్నప్పుడు 'దాస్' గ్రంథాలయ లైబ్రేరియన్‌గా పనిచేశారు. అప్పటి తన జ్ఞాపకాలను పంచుకుంటూ 'నేను గ్రంథాలయంలో పనిచేస్తున్నప్పుడు మార్క్స్, లెనిన్ రచనలు, ఫ్రెంచి సాహిత్యం చదివాను. అవి నా దృక్పథాన్ని సమూలంగా మార్చివేశాయి. అప్పటినుంచే జాతీయవాదిగా ఉన్న నేను సోషలిస్ట్‌గా మారిపోయాను' అంటారు. శాస్త్రి జ్ఞాపకాలను బట్టి భగత్‌సింగ్ మొదట్లో విప్లవసాహిత్య

పుస్తకాలను అరువుగా తీసుకునేవాడు. 'బకునీస్ స్టేట్ ఆఫ్ గాడ్', 'డాన్ బ్రీన్స్ మై ఫైట్ ఫర్ ఐరిష్ ఫ్రీడమ్', ఇతర రచనలు సేకరించేవాడు. ఆ గ్రంథాలే అతన్ని ఎక్కువగా ప్రభావితం చేశాయి. అసెంబ్లీ బాంబు దాడిలో అతను ఉటంకించిన నినాదాలు ఫ్రెంచి విప్లవం, అగస్టీ వైలంట్ గ్రంథాల అధ్యయనం నుంచి అలవడినవే. ఆ తరువాత భగత్‌సింగ్ సోషలిస్టు సాహిత్యం వైపు ఆకర్షితుడయ్యాడు. రెండు సాహిత్యాల అధ్యయనంలో కీలకభాగం పట్టుకున్న భగత్‌సింగ్ సోషలిజం వైపు అడుగులు వేశాడు. సైద్ధాంతిక సాహిత్య భాండాగారమైన ఆ గ్రంథాలయం భారతీయ విప్లవానికి ఏది సరైన మార్గమనే దానిపై విప్లవకారుల మధ్య గొప్ప చర్చకు కేంద్రంగా ఉంది.

# జీవితంలో సక్సెస్ సొంతం కావాలంటే..

సాధారణంగా ప్రతి ఒక్కరూ జీవితంలో పురోగతి లేదా విజయం సాధించాలని కోరుకుంటారు. అందుకు తగిన విధంగా కష్టపడతారు. జీవితంలో సక్సెస్ కోసం ప్రయత్నాలు చేయడానికి ప్రయత్నిస్తూనే ఉంటారు. అయితే ఒకొక్కసారి ఎంత ప్రయత్నించినా తాము అనుకున్న



స్థానికి చేరుకోలేరు. అటువంటి పరిస్థితిలో.. బాధిత వ్యక్తి మనస్సు బాధపడుతుంది. చాలా అసంతృప్తి చెందుతాడు. అతను తనను తాను.. తన విధిని నిందించుకోవడం ప్రారంభిస్తాడు. శ్రమ, అంకితభావం తో జీవితం సక్సెస్ కోసం నిరంతరం పోరాటం చేస్తూనే ఉండాలి. ఇలా పోరాటం కొనసాగించడం జీవితంలో ఒక భాగం. సక్సెస్ దక్కలేదని బాధపడే బదులు మనం విజయాన్ని దక్కించుకోవడానికి ప్రయత్నం చేయాలి. విజయం సాధించడానికి అందరూ దాని వెంటే పరిగెత్తుతారని.. అచంచల విశ్వాసంతో జీవితాన్ని గడిపే వారి కాళ్ల వద్దకు విజయం చేరుతుంది. జీవితంలో విజయవంతం కావడానికి కొన్ని సక్సెస్ సూత్రాలను అమలు చేయడం అవసరం. ఈ చిట్కాలను విస్మరించడం వల్ల ప్రజలు తప్పు చేస్తారు. అటువంటి పరిస్థితిలో పురోగతి మార్గం మూసుకుపోతుంది. ఈ రోజు ఈ సూత్రాల గురించి మేము మీకు చెప్పబోతున్నాం. మిమ్మల్ని మీరు నమ్ముకోవడం: కష్టపడి పనిచేసినా పురోగతి సాధించలేకపోతే మనస్తాపం చెందడం సహజం. కానీ మీపై నమ్మకం కోల్పోవడం పెద్ద తప్పు. ఎల్లప్పుడూ మీపై నమ్మకం ఉంచడం.. అదే విజయానికి పెద్ద మంత్రం. దీన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి.

ఎల్లప్పుడూ మీ మనసు మాట వినండి: లక్షల ప్రయత్నాలు చేసినప్పటికీ.. జీవితంలో కొన్ని పరిస్థితి చెడు కలిగిస్తూనే ఉంటాయి. అటువంటి పరిస్థితిలో ప్రజలు ఇతరుల మాటలు వింటారు. వాటిని తమ జీవితంలో అమలు చేయడానికి తపన పడతారు. అయితే ఎప్పుడైనా సరే విజయం కావాలంటే.. మనసు చెప్పే మీ మాటలను పరిగణలోకి తీసుకోండి. అదే విజయానికి కీలకంగా మారుతుంది. ఎవరు చెప్పినా జాగ్రత్తగా వినండి. అందరి మాటలు విన్నా.. మీ స్వంత ఆలోచనను కలిగి ఉండండి.. ఉచితానుచితం ఆలోచించి నడుచుకోండి. లోపాలను అంగీకరించడం: జీవితంలో ఏర్పడిన లోపాల నుండి పాఠాలు నేర్చుకునే వారిని.. ఎవరూ సులభంగా ఓడించలేరు. మీరు కూడా ఈ విజయ మంత్రాన్ని జీవితంలో భాగం చేసుకోండి. లోటుపాట్లను అంగీకరించి.. వాటిని సరిచేసుకుంటూ ముందుకు వెళ్లడమే జీవితం.. కుటుంబం ప్రాముఖ్యత: మీరు ఎంత ప్రపంచాన్ని చూసినా.. కుటుంబానికి ముఖ్య ప్రాముఖ్యత ఇవ్వండి. విజయవంతమైన వ్యక్తి విజయంలో కుటుంబం కూడా పెద్ద పాత్ర పోషిస్తుంది. కుటుంబం ప్రాముఖ్యతను అర్థం చేసుకోని వ్యక్తి జీవితంలో సక్సెస్, అభివృద్ధి చాలా దూరంగా ఉంటాయి.

# ఈ రాశుల వారికి ఆర్థిక ఇబ్బందులు ఉండవా..

మనదేశంలో చాలామంది రాశి ఫలాలు చేతి రేఖలను నమ్ముతారు. మరికొంతమంది అయితే వారి జీవితంలో జరిగే ప్రతి చిన్న పని కూడా రాశి ఫలాల మీద ఆధారపడి ఉంటుందని గట్టిగా నమ్ముతారు. ఇలాంటి స్మార్ట్ యుగంలో కూడా రాశి ఫలాలను నమ్మేవారు ప్రపంచవ్యాప్తంగా చాలామంది ఉన్నారు.మేషం రాశి వారు కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆత్మీయులతో ఉత్సాహంగా గడుపుతారు. ఆర్థిక ప్రగతి ఉంటుంది. వస్తులాభాలు. చిన్ననాటి మిత్రులను కలిసి సంతోషంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలు ఆశాజనకంగా ఉంటాయి.కర్కాటక రాశి వారు సన్నిహితుల నుండి శుభవార్తలు వింటారు. వాహనయోగం. ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగాలలో మరింత అనుకూలత వల్ల ఆర్థిక ప్రగతి సాధిస్తారు.సింహం రాశి వారికి కొత్త విషయాలు తెలుస్తాయి. సంఘంలో గౌరవం. ఆస్తులు కొనుగోలు చేస్తారు. భూవివాదాలు పరిష్కారం అవుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు లాభసాటిగా సాగుతాయి. దీనివల్ల ఆర్థికంగా ఎటువంటి లోటు ఉండదు.వృశ్చిక రాశి వారికి కొత్త వ్యక్తుల పరిచయాలు ఏర్పడతాయి. చిన్ననాటి మిత్రుల కలయిక వల్ల విందువినోదాలు. వీరికి సంబంధించిన ఏ కార్యక్రమాలు అయినా సజావుగా సాగుతాయి. వాహనాలు కొంటారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఆశాజనంగా ఉంటుంది.మకరం రాశి వారు శుభవార్తలు వింటారు. స్థిరాస్తి వృద్ధి చెందుతుంది. పలుకుబడి కలిగిన వ్యక్తులు పరిచయం ఏర్పడుతాయి. కుటుంబ సభ్యులతో మాట్లాడి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలకు మంచి లాభాలు వస్తాయి.మీనం రాశి వారు సన్నిహితుల తో ఆనందంగా గడుపుతారు. ఆహ్వానాలు అందుతాయి. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడుతాయి. ఆర్థిక ప్రగతి సాధిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలు ఉత్సాహవంతం గా ఉంటాయి.

# మీకు కూడా ఇలాంటి అలవాట్లు ఉన్నాయా..

జీవితంలో ప్రతి ఒక్కరూ కూడా ఆర్థిక సమస్యలు లేకుండా జీవించాలని, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ఉంటారు. అంతేకాకుండా జాతకంలో శని దోషాలు లేకుండా ఉండాలని శని దేవుని కోపానికి కారకులు కాకుండా ఉండాలని కోరుకుంటూ ఉంటారు.అయితే దేవుడు కర్మల ఆధారంగా శుభ అశుభ ఫలితాలను ఇస్తాడు అన్న విషయం తెలిసిందే. అంతేకాకుండా జాతకంలో శని స్థానం మారినప్పుడు కూడా ప్రతికూల అనుకూలపడతారు లభిస్తాయి..ఇకపోతే ఆరు అలవాట్లు ఉన్న వారికి శని దేవుడి అనుగ్రహం ఎప్పుడు ఉంటుందని, అలాగే ఆ ఆరు అలవాట్లు ఉన్నవారిని శని దేవుడు ఎప్పుడు కూడా ఇబ్బందులు పెట్టడు అని పండితులు అంటున్నారు. మరి ఎటువంటి అలవాట్లు ఉన్న వారి దేవుడు రాడో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. రావి చెట్టుకు భక్తిశ్రద్ధలతో పూజలు చేసే వారికి అలాగే రాగి చెట్లను ఎక్కువగా నాటే వాళ్లకు శని దేవుడు అనుగ్రహిస్తాడు. అదేవిధంగా మర్రిచెట్టు ముందు ఆవాలని ఉండదు దీపాలు వెలిగించే వారికి కూడా శని దేవుడుఎటువంటి కష్టాలను కలిగించడు. కుక్కలకు సేవ చేసే వారికి కూడా శని దేవుని అనుగ్రహం తప్పకుండా ఉంటుంది. మరీ ముఖ్యంగా నల్ల కుక్కలకు ఆహారం పెట్టడం వల్ల శని ఇంకా సంతోషిస్తాడట. ఆవాల నూనెతో చేసిన రొట్టెలను నల్ల కుక్కలకు పెట్టడం వల్ల శని అటువంటి వారి జోలికి పోడు. దానధర్మాలు చేసే వాళ్ళు పేదలకు సహాయం చేసే వాళ్లకు, కష్టంలో ఉన్న వారిని ఆదుకునే వారికి శని దేవుడు ఎప్పుడు అండగా నిలుస్తాడట. అలా దానధర్మాలు చేసేవారు అంటే శని దేవునికి చాలా ఇష్టం. అలాగే నల్ల సెనగలు,నల్ల నువ్వులు, మినపప్పు,నూనె,వంట సామాన్లు, వస్త్రా సామాగ్రిని దానం చేసే వారికి శని దేవుడు ప్రసన్నమవుతాడట.

# "తోకలేని పిట్ట తొంభై ఆమడలు దూరం"

"తోకలేని పిట్ట తొంభై ఆమడలు దూరం పోతుంది" అన్న సామెతను అక్షరాలా నిజం చేస్తూ అతి తక్కువ ధరకే సేవలందిస్తున్న తపాలాకు, గ్రామీణ ప్రజలకు మధ్య అనుబంధం శతాబ్దాల నాటిది. ఐక్యరాజ్య సమితి చేపట్టిన తీర్మానాన్ని అనుసరించి ప్రతి సంవత్సరం అక్టోబర్ 9వ తేదీని అంతర్జాతీయ తపాలా దినోత్సవంగా జరుపు కోవడం ఆనవాయితీగా వస్తున్నది. చరిత్రను తిరిగి చూస్తే లోకి "మెసెంజర్లు" రూపంలో తపాలా సర్వీసులుండేవి. వీళ్లు నడిచి లేదా గుర్రాల మీద వెళ్లి రాత ప్రతుల్ని అటూ ఇటూ చేర వేసేవారు. 1600 – 1700 సంవత్సరాలలో అనేక దేశాల వారు జాతీయ తపాలా వ్యవస్థలను నెలకొల్పుకొని ఆయా దేశాల నడుమ తపాలా సౌకర్యాల్ని అందించుకునేందుకు "ద్వైపాక్షిక ఒప్పందాలు" చేసుకున్నారు. 1800 సంవత్సరం నాటికి ఇలా ద్వైపాక్షిక ఒప్పందాలు చేసుకున్నవారు భారీగా తేలారు. దీంతో అంతర్జాతీయ తపాలా పంపిణీ క్లిష్టంగా, అసంపూర్తిగా, అసమర్ధ వంతంగా మారి పోయింది.

అమెరికాకు చెందిన పోస్ట్ మాస్టర్ జనరల్ మాంట్ గోమెరి బ్లెయిర్ 1863 లో 15 యూరోపియన్ దేశాలు, అమెరికన్ దేశాల ప్రతినిధులతో ఓ సమావేశాన్ని ఏర్పాటు చేసాడు . ఈ సదస్సులో అంతర్జాతీయ పోస్టల్ సర్వీసులపై పరస్పర ఒప్పందాల కోసం ప్రతినిధులు అనేక సాధారణ సూత్రాలను వెల్లడించారు. కాని ఒక అంతర్జాతీయ ఒప్పందం మాత్రం కుదరలేదు. 1874 లో నార్త్ జర్మన్ కాన్ ఫెడరేషన్‌కు చెందిన ఓ సీనియర్ పోస్టల్ అధికారి హెయిన్ రిచ్ బనీ స్టీఫెన్ స్విట్జర్లాండ్ లోని బెర్నెలో 22 దేశాల ప్రతినిధులతో ఒక సదస్సు ఏర్పాటు చేశాడు. ఆ ఏడాది అక్టోబరు తొమ్మిదో తేదీన ప్రతినిధులు "బెర్నె ఒప్పందం"పై సంతకాలు చేసి జనరల్ పోస్టల్ యూనియన్‌ను నెలకొల్పారు.

ఈ యూనియన్ లో సభ్య దేశాలు క్రమంగా పెరుగుతూ వచ్చాయి. యూనియన్ పేరు 1878 లో "యూనివర్సల్ పోస్టల్ యూనియన్" గా మారింది. ఇది 1948 లో ఐక్య రాజ్య సమితికి ప్రత్యేక ఏజెన్సీగా రూపాంతరం చెందింది. 1969 లో అక్టోబరు 1 నుంచి నవంబరు 16 వ తేదీ వరకు జపాన్ టోక్యో లో 16 వ యూనివర్సల్ పోస్టల్ యూనియన్ కాంగ్రెస్ ను నిర్వహించారు. ఈ కాన్ఫరెన్సులో ప్రతినిధులు అక్టోబరు 9 వ తేదీన "వరల్డ్ పోస్టల్ డే" ని నిర్వహించాలని తీర్మానించారు.

అప్పటి నుండి, తపాలా సేవల యొక్క అవసరాన్ని గుర్తిస్తూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం అక్టోబరు 9 న ఈ ప్రపంచ తపాలా దినోత్సవమును జరుపుకుంటున్నారు. "దినాదినాభివృద్ధి చెంది, రోజువారీ ప్రజల జీవితాలు మరియు వ్యాపారాలలో తపాలాశాఖ పోషించే పాత్రను గూర్చి ప్రజల్లో అవగాహనను రేకెత్తించడం మరియు దేశాల ఆర్థిక, సామాజిక అభివృద్దిలో తపాలా శాఖ ఔన్నత్యాన్ని తెల్పడం కోసం ఈ రోజును జరుపుకుంటారు. ఒక చిన్న పాయగా మొదలైన తపాలా విధానం తరువాత అన్ని దేశాలకు వేగంగా పాకి పోయింది. 1800 నాటికి ప్రపంచ తపాలా వ్యవస్థ ఏర్పడింది. కాగా 1837లో మన దేశంలో తపాలా వ్యవస్థ ప్రారంభమైంది. "భారత తపాలా శాఖ"ను అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం అక్టోబర్ 1,1854న ఏర్పాటు చేసింది. తపాలా బిళ్ళ (పోస్టల్ స్టాంప్) అప్పటి సింధ్ (ఇప్పటి పాకిస్తాన్) ప్రాంతంలో తొలుత వాడుకలోకి వచ్చింది. పోస్టల్ వ్యవస్థ సక్రమంగా ఏర్పాటు కాకముందే భారత్‌లో మొదటిసారి "వారెన్ హెస్టింగ్స్" కోల్‌కత కార్యాలయంలో 1774లో "మొదట తపాలా కార్యాలయాన్ని" తెరిచారు. ప్రపంచం లోని తపాలా శాఖలన్నింటిలో భారత తపాలా రారాజు లాంటిది. భారత దేశంలో మార్చి 31,2015 నాటికి 1,54,939 తపాలా కార్యాలయాలు ఉన్నాయి. ఇందులో 1,39,222(89.86%) గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. దేశానికి స్వాతంత్రం వచ్చినప్పుడు ఉన్న తపాలా కార్యాలయాలు 23,344 మాత్రమే. చిన్ననాటి నుండి పాఠశాల రోజుల్లో రాసిన హెడ్‌మాస్టర్‌కు సెలవు చీటీ నుంచి కాలేజీ రోజుల్లో ఖర్చుల కోసం తల్లిదండ్రులకు రాసే ఉత్తరం, స్నేహితులతో సత్సంబంధాలు పాదు కొల్పేందుకు, అనంతరం జీవితానికో అర్థం తెచ్చి పెట్టే ఉద్యోగం కోసం చేసే దరఖాస్తుకు అంటించే తపాలా బిళ్ళలు...

ఇలా ఎన్నెన్నో విషయాలు జీవితాలతో ముడి వేసుకున్నాయి. ఉత్తరం అందుకోవడం, రహస్యంగా విప్పి చదువు కోవడం, ఎవరైనా వస్తుంటే దిండు కింద దాచుకోవడం ప్రేమికులకు ఖర్చులేని ఓ మధురానుభూతి. దూరంగా సైన్యంలోనో, మరో ఉద్యోగంలోనో ఉన్న భర్తో, కోడుకో ఉత్తరం రాస్తాడనీ, క్షేమ సమాచారం చెబుతాడనీ వీధి వంక చూస్తూ గడిపే కాలం ఇంకా మధురమైనది. తరతరాలుగా తమ జీవన స్రవంతిలో ఈ తపాలా ఉత్తరం పట్ల తమకు గల మమకారాన్ని చిన్నా, పెద్దా తేడా లేకుండా స్త్రీ, పురుష బేధం పాటించకుండా ప్రతి ఒక్కరూ చాటుకున్నారు. అయితే సాంకేతికత అందుబాటు లోకి రావడంతో ఉత్తరాలు రాసుకునే తరం అంతరించి పోయింది. ఇంటికి వచ్చిన ఉత్తరాలను పొడవాటి ఇనుప కమ్మీకి గుచ్చిఉంచడం.

అవసర మైనపుడు మళ్లీ తీసి చదువు కోవడం రెండు మూడు దాశాబ్దాల క్రితం ప్రతి ఇంటా ఉండేది. ఆడపిల్ల చదివి ఊళ్లేలాలా ఉత్తరాలు చదువుకో గలదు చాలు అన్న కాలం కూడా అదే రోజులు మారి, కంప్యూటర్, మొబైల్ ఫోన్లు, అంతర్జాలం అందుబాటులోకి వచ్చిన నేటికాలంలో ఉత్తరాలు రాయటం దాదాపు లేదనే చెప్పాలి. ఇపుడు పోస్ట్ అంటే బ్యాంకు నుంచి, సెల్ ఫోన్ కంపెనీల నుంచీ వచ్చే పార్శల్లు, బిల్లులు, డేటా వివరాలు మాత్రమే. కానీ ఆ రోజుల్లో చాలా తక్కువ ఖర్చుతో సమాచారాలు అందేవి. వందల, వేల మైళ్లు ప్రయాణం చేసి వచ్చే ఆ తోక లేని పిట్ట కోసం ఆతృతగా ఎదురు చూసి "పోస్ట్" అన్న కేక వినగానే ఉరుకులు, పరుగులతో అందుకునే ఉత్తరాల్లో ఎన్నో విశేషాలు , అనేక కమ్మని కబుర్లు, కెరీర్ కు బాటలు... మంచి ఉత్తరం అందుకున్నప్పుడు కలిగే సంతోషం అంతా ఇంతా కాదు.


అలాగే మనియార్డర్లు.. సంతోషంతో పోస్ట్ మ్యాన్ కు ఈనాం ఇచ్చే ఆనవాయితీ నెలకొని పోయింది. గతంలో సమాచార మార్పిడికి, క్షేమ సమాచారము తెలుసుకునేందుకు పోస్టు కార్డే(ఉత్తరం) ప్రధాన ఆధారం. పేదల నుండి ధనికుల వరకు ఎక్కువగా దీనిపైనే ఆధార పడేవారు. సమాచార రంగంలో రానురాను విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఉత్తరం ప్రాధాన్యం తగ్గుతున్న నేపథ్యంలో మార్పులను అంది పుచ్చుకుంటూ మనుగడను కొనసాగిస్తూనే ప్రత్యేకతను నిలబెట్టు కుంటోంది భారత తపాలశాఖ. పావురాల ద్వారా బట్వాడా నుంచి.. స్పీడు పోస్టు.. ఈ–మెయిల్ ఇలా దూసుకెళ్తున్న భారత తపాలా వ్యవస్థ అంతర్జాతీయ స్థాయిలో కీర్తిని మూట గట్టుకుంది. ఉత్తర ప్రత్యుత్తరాల వారధులుగా అశేష సేవలందిస్తున్న ఈ విభాగం ప్రస్థానం "ఇంతింత్కె వటుడింత్కె" అన్నట్లు సాగింది. ప్రయివేటు రంగం నుంచి వచ్చిన పోటీని తట్టుకొని నిలబడుతోంది. రెండో అతి పెద్ద వ్యవస్థ తపాలశాఖ గతంలో ఉత్తరాలు బట్వాడాకే పరిమితం కాగా కాలక్రమంలో అనేక సేవల్లోకి మారింది. ప్రస్తుతం దేశంలో సుమారు ఆరు లక్షల మంది

తపాలా సిబ్బంది 1.10 లక్షల కార్యాలయాలతో సేవలందిస్తోంది. దేశంలో రైల్వే తర్వాత ఇదే అతి పెద్ద వ్యవస్థ. స్పీడు పోస్టు కోసం మనదేశంలో 180 కేంద్రాలున్నాయి. 100కు పైగా దేశాలకు ఈ సౌకర్యం ఉంది. ప్రపంచంలో ఏమూల నుంచ్కెనా "ఇ పోస్టు" చేస్తే క్షణాల్లో ఎంపిక చేసిన పట్టణాల్లో పోస్టుమన్ ద్వారా ఇంటికి అందుతుంది. బంగారు నాణాలు, ఫారెన్ ఎక్స్ఛేంజ్ కరెన్సీ మార్చుకోవడం లాంటి అనేక సౌకర్యాలు అందిస్తుంది. బిల్ మెయిల్ సర్వీసు.

పెద్ద పెద్ద సంస్థలు, ఫ్యాక్టరీలు తమ సంస్థ ఆర్థిక నివేదికలు, బిల్లులు, ఇతరత్రా చేరవేత, గ్రామీణ మార్కెటింగ్ విధానంలో మార్పులకు శ్రీకారం చుట్టిన మేఘదూత్ పోస్టుకార్డు, మరో ఎక్స్‌ప్రెస్ పార్సిల్ పోస్టు..2006లో ఇన్‌స్టెంట్ మనీ ఆర్డర్ సర్వీసు ఇలా సౌకర్యాలను మెరుగు పరుస్తోంది. కాలగమనం లో వచ్చిన మార్పులు దీనిపై పెను ప్రభావం చూపాయి .

సెల్ ఫోన్లు, కంప్యూటర్లు, ఇతర సాంకేతిక సాధనాలు అందుబాటు లోకి వచ్చాక కార్డు అవసరం తగ్గి, ఇ–మెయిల్స్ చాలా వరకు ప్రస్తుతం పోస్టుకార్డు పాత్రను పోషిస్తున్నాయి. కొన్ని ప్రదేశాల్లో మాత్రం ఇప్పటికీ పోస్టుకార్డునే వినియోగిస్తున్నారు.

# మహబూబాబాద్ జిల్లాలో బైరటీస్, సున్నపురాయి, గ్రానైట్ నిక్షేపాలు



మహబూబాబాద్: అపార ఖనిజాలు ఉన్నా అనుబంధ కంపెనీల ఏర్పాటుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో మహబూబాబాద్ జిల్లా అభివృద్ధిలో వెనుకబడిపోతోంది. స్థానికంగా ఎలాంటి ఉపాధి మార్గాలు లేకపోవడంతో యువత, ప్రజలు పని కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. మహబూబాబాద్ జిల్లాలో వివిధ ఖనిజాలకు సంబంధించి 197 లీజ్ అగ్రిమెంట్లు నడుస్తున్నాయి. గార్ల ఏజెన్సీలో బైరటీస్ ఖనిజం, గంగారం ఏజెన్సీలోని కణుజు వాగు వద్ద సున్నపురాయి నిల్వలు ఉన్నాయి. అలాగే జిల్లా వ్యాప్తంగా బ్లాక్ గ్రానైట్ నిక్షేపాలు ఉన్నాయి. జిల్లాలో డోలమైట్, బైరటీస్ కలిపి 2 లీజ్‌లు కొనసాగుతుండగా, విడివిడిగా డోలమైట్‌కు 1, బైరటీస్‌కు 4, క్వార్ట్జ్‌కు 1, బ్లాక్ గ్రానైట్ 168, కలర్ గ్రానైట్ 2, స్టోన్ అండ్ మెటల్‌కు కలిపి 19 లీజ్‌లు కొనసాగుతున్నాయి. గార్ల మండలం శేరిపురం, పోచారం రిజర్వ్ ఫారెస్ట్‌లోని కంపార్ట్‌మెంట్ 12, 13, 11లో సుమారు1300 ఎకరాల్లో బైరటీస్ గనులు విస్తరించి ఉన్నా యి. ఇందులో సర్వే నంబర్ 78లో 300 ఎకరాలు, సర్వే నంబర్ 57, 58లో 300 ఎకరాల్లో తవ్వకాలకు మాత్రమే అధికారిక అనుమతులు ఉన్నాయి. కానీ కొందరు వ్యక్తులు వంద లాది ఎకరాల్లో అక్రమ మైనింగ్ జరుపుతూ కో ట్లు గడించారు. 1965 నుంచి ఈ గనుల లీజ్ పొందిన ప్రైవేట్ కంపెనీ తర్వాత ప్రత్యేక మినహాయింపులు పొంది 2009 వరకు తవ్వకాలు కొనసాగించింది. తర్వాత గార్ల బైరటీస్ తవ్వకాలు జరుగుతున్న ప్రాంతం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉందని అనుమతులను రద్దు చేయాలని ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ కోరడంతో సుప్రీంకోర్టు జాయింట్ సర్వేకు తీర్పు ఇచ్చింది. గార్ల ఏజెన్సీలో బైరటీస్‌కు అంతర్జాతీయ మార్కెట్లో విపరీతమైన డిమాండ్ ఉంది. టన్ను ఖనిజం రూ.10 నుంచి 15 వేలు పలుకుతోంది. పెట్రోల్ ట్యాంకుల నిర్మాణం, గ్యాస్ పైపుల తయారీ, ఔషధాల తయారీ, రాతి కళాఖండాలు, పెయింటింగ్ వర్క్‌లోనూ ఖనిజాన్ని ఉపయోగిస్తారు. జిల్లాలోని మారుమూల ప్రాంతమైన గంగారం ఏజెన్సీ మడగూడెం శివారు కణుజు వాగు ప్రాంతంలో రూ. కోట్ల విలువైన సున్నపురాయి నిక్షేపాలు ఉన్నాయి. ఇక్కడి గిరిజనులు సున్నపురాయిని ముద్దలుగా చేసి నామమాత్రపు ధరకు దళారులకు అమ్ముతుంటారు. తక్కువ ధరకు కొనుగోలు చేసిన దళారులు నర్సంపేట, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హైదరాబాద్ వంటి నగరాల్లో ఎక్కువ రేటుకు విక్రయిస్తారు. మడగూడెంలో రెండు దశాబ్దాల కింద స్థాపించిన చాక్‌పీసుల తయారీ ఫ్యాక్టరీకి పాలకులు సహకరించకపోవడంతో ఆ మెషీన్లు తుప్పు పట్టి పాడైపోయాయి. ఈ ఖనిజంతో శానిటరీ, తెల్లటి వస్తువులు, కప్పులు, సాసర్లు, పింగాణి పాత్రలు, చాక్‌పీసులు తయారు చేయవచ్చు. జిల్లా వ్యాప్తంగా బ్లాక్ గ్రానైట్, ఇతర ఖనిజ నిక్షేపాలున్నా అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేయడం లేదు. దీంతో ఇక్కడ దొరికే ఖనిజాలను రోజూ వందల లారీల్లో ఖమ్మం, చెన్నై, ఇతర ప్రాంతాల కు తరలిస్తున్నారు. స్థానికంగా కంపెనీలు ఏర్పాటు చేస్తే యువతకు ఉపాధి దొరకడంతో పాటు, ఇన్‌కం పెరుగుతుంది. – మాచర్ల వెంకన్న, భానాపురం మహబూబాబాద్ జిల్లాలో అపారమైన ఖనిజ నిక్షేపాలున్నా అనుబంధ కంపెనీలు లేకపోవడంతో యువతకు ఉపాధి కరువైంది. దీంతో స్థానికులు వివిధ పనుల కోసం సూరత్, భీవండి, ముంబై, హైదరాబాద్ వంటి నగరాలకు వలస పోతున్నారు. దీంతో పాటు జిల్లా రెవెన్యూ కూడా తక్కువగా ఉండడంతో అభివృద్ధిలో వెనుకబడిపోతోంది. జిల్లాలో దొరికే ఖనిజాలకు సంబంధించిన కంపెనీలు స్థానికంగా ఏర్పాటు చేస్తే వలసలు తగ్గడంతో పాటు, జిల్లా ఇన్‌కం పెరుగుతుందని పలువురు భావిస్తున్నారు.

# మొక్కుబడిగా లబ్ధిదారుల ముఖాముఖి
## మైనార్టీ రుణాల మంజూరుకు ఆసక్తిచూపని అధికారులు



కాగజ్‌నగర్,: మైనార్టీల స్వయం ఉపాధి రుణాల మంజూరు కోసం కాగజ్‌నగర్ పురపాలికలో నిర్వహించిన ముఖాముఖి మొక్కుబడిగా సాగింది. బ్యాంకు అధికారులు రుణాల మంజూరుకు ఏమాత్రం ఆసక్తి చూపలేదు. సంబంధిత అధికారులు సైతం సకాలంలో హాజరు కాలేదు. జిల్లాలో 50 యూనిట్లుకు 752 మంది దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే. రుణం మంజూరవుతుందని దరఖాస్తుదారులు ఎంతో ఆశతో అన్ని ధ్రువీకరణ పత్రాలతో హాజరైనప్పటికీ, బ్యాంకు అధికారుల తీరు నిరాశకు గురి చేసింది. పట్టణంలోని ఎస్‌బీఐ, ఆంధ్రా బ్యాంకు, కేంద్ర సహకార బ్యాంకు, ఐఓబీ(ఇండియన్ ఓవర్‌సిస్ బ్యాంకు) తదితర బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్లు హాజరయ్యారు. ఎస్‌బీఐ బ్యాంకు కేవలం ఆరు యూనిట్ల మంజూ రుకు ముందుకు రాగా, 450 మంది పోటీపడ్డారు. ముఖాముఖిలోనూ బ్యాంకు అధికారులు దరఖాస్తుదారులను మొక్కుబడిగా మీరు ఏం చేస్తుంటారు? రుణం మంజూరైతే ఎలా వినియోగిస్తారంటూ.. ప్రశ్నించారు. స్పష్టమైన హామీ లభించకపోవడంతో పలువురు దరఖాస్తుదారులు బ్యాంకు అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పైరవీలు, పలుకుబడి ఉన్న వారికే రుణాలు మంజూరు చేస్తారంటూ వారి ఎదుటే నిలదీశారు.

మెప్మా, బల్దియా ఆధ్వర్యంలో మూడునెలల క్రితమే దరఖాస్తులు స్వీకరించగా.. పలువురి వివరాలు గల్లంతు కావడంతో వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

కాగజ్‌నగర్ పురపాలకలో మైనార్టీలకు 25 యూనిట్లు మంజూరు కాగా, దరఖాస్తులు ఎక్కువ వచ్చాయి. పోటీ తీవ్రత నేపథ్యంలో యూనిట్ల సంఖ్యను పెంచాలని ప్రజాప్రతినిధులు కోరడంతో రాత్రి మరో 25 యూనిట్లు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. 50 యూనిట్లకు 750 మంది ముఖాముఖికి హాజరయ్యారు. కేవలం ఇద్దరు మాత్రమే గైర్హాజరయ్యారు. పురపాలిక కమిషనర్ అంజయ్య, మెప్మా ప్రతినిధులు ఉషా, మోతీరాం, జిల్లా మైనార్టీ అధికారి మైమూద్ రబ్బాని, జిల్లా లీడ్ బ్యాంకు అధికారి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇరుకు గదులు.. తొలగని ఇబ్బందులు




రెబ్బెన:మాతాశిశు సంరక్షణే ధ్యేయంగా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలు జిల్లాలో సమస్యలతో సతమతమవుతున్నాయి. అద్దె భవనాలు.. ఇరుకు గదుల్లో నిర్వహణ కొనసాగుతుండటంతో వేసవిలో చిన్నారులు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. జిల్లాలో 100 కేంద్రాలకు పైగా విద్యుత్తు సౌకర్యం లేకపోగా, మరికొన్నింటిలో ఫ్యాన్లు లేవు. రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రతకు పిల్లలు చెమటతో ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. కుమురం భీం జిల్లాలో అయిదు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో మొత్తం 973 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. అందులో ప్రధాన కేంద్రాలు– 834, మినీ అంగన్‌వాడీలు 139 ఉన్నాయి. కేవలం 296 కేంద్రాలకు పక్కా భవనాలు ఉండగా.. 303 కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. మిగతా 374 కేంద్రాలు గ్రామ పంచాయతీ కార్యాలయం, కమ్యూనిటీ భవనం, ప్రభుత్వ పాఠశాల తదితర భవనాల్లో ఉచితంగా నడుస్తున్నాయి. కేంద్రాల్లో పౌష్టికాహారం తప్పితే ఎలాంటి వసతులు కనిపించడం లేదు. పిల్లలకు పూర్వ ప్రాథమిక అందించేందుకు ఏటా కేంద్రాలకు ఆట వస్తువులు అందిస్తున్నారు. వాటిని వినియోగించడానికి అనువైన స్థలం.. కనీసం భద్రంగా పెట్టడానికి చాలాచోట్ల జాగా లేదు. చిన్నచిన్న గదులు ఉండటంతో ఇటు పిల్లలను ఆడించడం, వస్తువులను భద్రపర్చడం అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు తలనొప్పిగా మారింది. అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు లేకపోవడంతో పిల్లలతో పాటు గర్భిణులు, బాలింతలకు ఇబ్బందులు తప్పడం లేదు. పౌష్టికాహారం తీసుకోవడానికి వచ్చినప్పుడు కనీసం పది మంది కూడా కూర్చోలేని పరిస్థితి. ఇక మరుగుదొడ్లు, శౌచాలయాలు లేక ఒంటికి రెంటింకీ బయటకు పరుగులు తీయాల్సి వస్తోంది. చాలా గ్రామాల్లో అనువైన ప్రభుత్వ స్థలాలు ఉన్నా.. సంబంధిత అధికారులు భవనాలు నిర్మించడానికి చొరవ చూపడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెబ్బెన మండలంలో ప్రధాన, మినీ అంగన్‌వాడీ కేంద్రాలు 69 వరకుఉన్నాయి. 19అద్దె భవనాల్లో, మరో 13 కేంద్రాలు ప్రభుత్వ పాఠశాల, పంచాయతీ కార్యాలయాల్లో కొనసాగుతున్నాయి. 37 కేంద్రాలకు సొంత గూడు ఉండగా.. దాదాపు 2,895 మంది పిల్లలున్నారు. గర్భిణులు, బాలింతలు 593 మంది ఉన్నారు. కొన్ని కేంద్రాలు ఇరుకు గదులలో కొనసాగడం,ఆట స్థలం లేకపోవడం,గదులు చిన్నవిగా ఉండటంతో పిల్లలు,బాలింతలు, గర్భిణులు కూర్చొలేని పరిస్థితి నెలకొంది. పాసిగాంలోని అంగన్‌వాడీ కేంద్రం పెంకుటింట్లో నిర్వహిస్తున్నారు. మట్టిగోడల మధ్య ఇరుకు గదిలో పిల్లలకు అవస్థలు తప్పడం లేదు.

# ప్రారంభించిన నెల రోజులకే తాగునీటి పైపులైన్‌కు లీకేజీలు..



కాసిపేట: బెల్లంపల్లి ఏరియాలోని మాదారం టౌన్‌షిప్‌నకు తాగునీటిని అందించేందుకు సింగరేణి ఆధ్వర్యంలో కొత్త పైపులైన్ ప్రారంభించిన నెల రోజుల్లోనే లీకేజీలు ఏర్పడుతున్నాయి. పనులు పూర్తి కాకున్నా గుత్తేదారుకు బిల్లులు చెల్లించారు. లీకేజీలు, ఇతర పనులను సింగరేణి, కాంట్రాక్టు కార్మికులతో చేయిస్తుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో తిరిగి పాత పైపులైన్ ద్వారానే మాదారం టౌన్‌షిప్‌లోని కార్మిక కుటుంబాలకు నీటిని సరఫరా చేస్తున్నారు. బెల్లంపల్లి ఏరియాలోని మాదారం టౌన్‌షిప్‌లోని కార్మిక కుటుంబాలకు తాగునీటిని సరఫరా చేసేందుకు ఐబీ ప్రాంతంలో మూత పడిన మహావీర్‌ఖని 1ఇంక్లైన్ నుంచి 2012లో భూగర్భంలో నుంచి పైపులైన్ వేశారు. రెండేళ్లుగా లీకేజీలు అధికమవడంతో ఆ ప్రాంతం మీదుగా సుమారు 3 కి.మీ. మేర ఓపెన్ పైపులైన్ వేసేందుకు ఏరియా అధికారులు ప్రతిపాదించారు. సుమారు రూ. 8 లక్షల పైచిలుకు అంచనా వ్యయంతో ప్రతిపాదించిన ఆ పనులను ఓ గుత్తేదారుకు అప్పగించారు. పైపులు, ఇతర సామగ్రిని సింగరేణి యాజమాన్యం అందించగా పైపులైన్ ఏర్పాటు పనులు గుత్తేదారు చేపట్టాలి. ఆరు నెలల్లో పూర్తి చేయాల్సిన పనులను గుత్తేదారు సుమారు ఏడాదిన్నర కాలంపాటు, అవీ తూతూ మంత్రంగా చేసి వదిలేశారు. పనులు పూర్తయ్యాక వాటిని పరిశీలించకుండానే గుత్తేదారుకు నిర్దేశించిన నిధుల్లో మూడొంతుల వరకు బిల్లును సివిల్ అధికారులు చెల్లించినట్లుగా తెలుస్తోంది. గుత్తేదారు పైపులైన్‌ఏర్పాటులో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించారు. పైపులైన్ ప్రాంతాన్ని చదును చేయకుండానే ఎలా ఉంటే అలా వేసుకుంటూ పోయారు. గుంతలు ఉన్నచోట దిమ్మెలు కట్టాల్సి ఉండగా ఇటుకలు,బండరాళ్లు తాత్కాలికంగా ఏర్పాటు చేసి వదిలేశాడు. పైపులను జాయింట్ చేసే చోట కనీసం వెల్డింగ్ చేయకపోవడంతో పైపులైన్ లీకేజీల మయంగా మారింది. నీటి సరఫరాను ప్రారంభించిన రోజు నుంచే జాయింట్ల వద్ద నీరు వృథాగా పోతోంది. కొన్ని రోజులు అ లాగే కొనసాగించడంతో ప్రస్తుతం కొన్ని చోట్ల పైపులే విడిపోయాయి. లీకేజీలు ఉండడంతో అధికారులు సుమారు నెల రోజుల పాటు సింగరేణి కార్మికులతో వెల్డింగ్ పనులు చేయించారు. గుత్తేదారు గతంలో సివిల్ డిపార్ట్‌మెంట్‌లో చేసి ఉద్యోగ విరమణ చేసిన వ్యక్తి కావడం, ప్రస్తుత అధికారులకు సన్నిహితుడవడం వల్లే నాణ్యత లేని పనులు చేసినా అతనిపై ఒత్తిడి తీసుకురావడం లేదనే ఆరోపణలున్నాయి. ప్రారంభించిన మూడు రోజుల్లోనే పైపులైన్ మళ్లీ కొత్తగా వేయాల్సి నంతగా పాడైపోవడం అధికారుల నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతోంది. పాత లీకేజీల పైపులైన్ ద్వారానే ప్రస్తుతం నీటిని సరఫరా చేస్తున్నారు.

# పై ఓవర్లు అందుబాటులోకి వచ్చినా తగ్గని ట్రాఫిక్!



గచ్చిబౌలి,:ఐటీ కారిడార్ లో ట్రాఫిక్ తిప్పలు తప్పడం లేదు. ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ లో ఐటీ ఉద్యోగులకు చుక్కలు కనిపిస్తున్నాయి. ఆఫీసు లకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేందుకు ట్రాఫిక్ లో నరకం చూస్తున్నారు. ఐటీ కారిడార్ లో ఉదయం, సాయంత్రం వేళల్లో కార్లు, బైక్ ల వేగం 10 నుంచి 30 స్పీడ్ దాటడం లేదు. 10 కిలోమీటర్ల దూరానికి గంటకు పైనే టైమ్ పడుతోంది. దీంతో ఈ ట్రాఫిక్ లో ఆఫీసుకు వెళ్లడం కంటే ఇంట్లో ఉండి వర్క్ ఫ్రం హోం చేసుకోవడమే బెస్ట్ అని చాలా మంది భావిస్తున్నారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఫ్లైఓవర్లు, అండర్ పాస్ లు నిర్మిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ.. రద్దీ మాత్రం తగ్గడం లేదు. రోజురోజుకూ ట్రాఫిక్ సమస్య ఎక్కువవుతోందే తప్ప తగ్గడం లేదు. ఉదయం, సాయంత్రం నరకం మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి ఏరియాల్లో ఐటీ కంపెనీలు ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడ పనిచేసే ఐటీ ఉద్యోగులతో, ఇతర జాబ్ లు చేసేవారు సిటీ నలుమూలల నుంచి క్యాబ్ లు, బైక్ లు, సొంత కార్లు, పబ్లిక్ సర్వీసులలో ఐటీ కారిడార్ కు చేరుకుంటారు. దీంతో ఈ రూట్లలో ఉదయం, సాయంత్రం వేళల్లో రద్దీ విపరీతంగా ఉంటోంది. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు, తిరిగి సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఈ ప్రాంతంలోని రోడ్లు మొత్తం వెహికల్స్ తో నిండిపోయి ఉంటాయి. బంపర్ టూ బంపర్ అన్న విధంగా వెహికల్స్ మూవ్ అవుతూ ఉంటాయి. ఇంతటి తీవ్ర ట్రాఫిక్ కారణంగా ఐటీ ఉద్యోగులు ఇబ్బందిపడుతున్నారు. హైటెక్ సిటీ నుంచి జేఎన్టీయూ మీదుగా ప్రగతినగర్ కు 12 కిలోమీటర్ల దూరం ఉండగా.. రద్దీ టైమ్ లో ఈ రూట్లో ప్రయాణానికి దాదాపు గంట సమయం పడుతోంది. గచ్చిబౌలి నుంచిషేక్ పేట కు 6.2 కి.మీ. దూరం ఉండగా.. ఈ రూట్లో ఉదయం, సాయంత్రం ప్రయాణానికి అరగంట పడుతోంది. వెహికల్స్ మొత్తం బారులు తీరుతున్నాయి. గచ్చిబౌలి నుంచి బీహెచ్ఈఎల్ చౌరస్తాకు 11 కిలోమీటర్ల దూరం ఉండగా..

మామూలుగా అయితే 20 నిమిషాలు పట్టే ఈ ప్రయాణానికి రద్దీ కారణంగా ముప్పావుగంట పడుతోంది. భారీ ట్రాఫిక్ తో టైంకు ఆఫీసులకు చేరుకోలేకపోతున్నామని ఐటీ ఉద్యోగులు

ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఐటీ కారిడార్ లో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ ల నిర్మాణం వల్ల రద్దీ తగ్గిందని నేతలు చెబుతున్నారు. కానీ ఎక్కడా ట్రాఫిక్ తగ్గలేదు. రోజురోజుకు పెరుగుతూనే ఉంది. హైటెక్ సిటీ నుంచి కూకట్ పల్లి వెళ్లాలంటే చుక్కలు కనిపిస్తున్నాయి. ట్రాఫిక్ లో గంటల తరబడి ఉండాల్సి వస్తోంది.

# ఇంటి నుంచి ఓటు ఎలా వేయాలి.. రూల్స్ ఏంటీ..



ఇండియాలో ఫస్ట్ టైం ఇంటి ఉంచే ఓటు హక్కు వినియోగించుకునే విధానా న్ని తీసుకొచ్చింది కేంద్ర ఎన్నికల సంఘం. కర్నాటక రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. 80 ఏళ్లు పైబడిన వారు.. దివ్యాంగులకు మాత్రమే ఈ అవకాశం ఉందని స్పష్టం చేసింది. దీనికి కొన్ని విధి విధానాలు ఉన్నాయని.. అంతా పారదర్శకతతో ఉంటుందని.. ఎవరికీ ఎలాంటి అపోహలు వద్దని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఇంటి నుంచి ఓటు ఎలా వేస్తారంటే.. 80 ఏళ్లు పైబడిన వారు.. దీని కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎన్నికల సంఘం బృందాలు దరఖాస్తు చేసుకున్న వారు అర్హులా.. కాదా.. అనేది సరి చూసుకుంటారు. అర్హులు అని నిర్ధారించుకు న్న తర్వాతే.. పోలింగ్ జరిగే రోజు ఫారం 12%ఱ% తీసుకుని.. ఎన్నికల సిబ్బంది వారి ఇంటికే వెళ్తారు. బ్యాలెట్ పేపర్ వారికి ఇచ్చి ఓటు వేయిస్తారు. ఓటు వేసే సమయంలో పక్కన ఎవరూ లేకుండా జాగ్ర త్తలు తీసుకుంటారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని వీడియో సైతం తీస్తారు. ఓటు ఎవరికి వేశారు అనేది మాత్రం ఎవరికీ తెలియదు. పోలింగ్ సిబ్బందితో పాటు ఆయా పార్టీలకు సంబంధించిన ఏజెంట్లు కూడా వారి వెంట ఉంటారు. పోలింగ్ బూత్ తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. కర్నాటక రాష్ట్రంలో 80 ఏళ్లకు పైబడిన ఓటర్లు 12 లక్షల 15 వేల మంది ఉండగా.. 5 లక్షల 55 వేల మంది దివ్యాంగులు ఉన్నారు. వీళ్లందరికీ ఇంటి నుంచి ఓటు వేసే హక్కు కల్పిస్తోంది ఎన్నికల సంఘం.

# మామిడి కొనుగోలులో దళారుల ఇష్టారాజ్యం

కొల్లాపూర్, : ఈ సారి వేసవి సీజన్‌లోనూ దళారులే మామిడికాయల కొనుగోలు చేస్తున్నారు. కొల్లాపూర్ పట్టణంలో ఫంక్షన్‌హాల్ అద్దెకు తీసుకొని వారం రోజులుగా దళారులు మామిడి కొనుగోలు చేస్తున్నారు. తరుగు పేరుతో దోపిడీకి పాల్పడుతున్నారని రైతులు ఆరోపించారు. ఈ సారిఅసలే ఆశించిన మేర మామిడి దిగుబడి రాలేదు. 40 నుంచి 50 శాతం మాత్రమే దిగుబడి రావడం, సరైన గిట్టుబాటు ధర లభించక నష్టపోతున్నామని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొల్లాపూర్‌లో ప్రభుత్వపరంగా మామిడి మార్కెట్ మంజూరై ఏడాది గడిచినా.. నేటికి ఏర్పాట్లు లేకుండా పోయాయని రైతులు వాపోతున్నారు. మామిడి ఉత్పత్తిదారుల సమాఖ్య కేంద్రాలు కూడా పత్తాలేకుండా పోయాయి. దిక్కుతోచని పరిస్థితుల్లో దళారులకు విక్రయించి ఆర్థికంగా నష్టపోతున్నామని మామిడి రైతులు వాపోతున్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన టన్ను మామిడికాయలకు వంద కిలోల వరకు తరుగు పేరుతో దళారులు తీసుకుంటున్నారు. కాయకు కొద్దిపాటి తెగుళ్ల లక్షణాలు కనపడితే కిలోకు రూ. 20 వరకు కోత విధిస్తున్నారు.



# జిల్లా ప్రజలకు బలవర్ధక బియ్యం



కరీంనగర్: ప్రజలలో పోషక ఆహార లోపాన్ని నివారించడానికి పోషకాలతో కూడిన బలవర్ధక బియ్యాన్ని జిల్లా ప్రజలకు అందించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. జయశంకర్ భూపాలపల్లి, కొత్తగూడెం, ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాలో రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు పోషకాల విలువలున్న బియ్యాన్ని అందించారు. తద్వారా ఆయా జిల్లాల ప్రజలకు బలవర్ధక బియ్యం అందించడం ద్వారా పోషక విలువలతో ఉన్న ఆహారం అందుతోంది. పోషకాల విలువలు ఉన్న బియ్యాన్ని మన జిల్లాలో మాసం నుంచి అందించేందుకు నిర్ణయించారు. జిల్లాలో 7 రైస్ మిల్లులు పోషకాల విలువలు ఉన్న బియ్యాన్ని తయారు చేస్తున్నాయి. జిల్లాలో 563 రేషన్ దుకాణాల ద్వారా 2,78,411 కుటుంబాల లబ్ధిదారులకు 4,703 టన్నుల బియ్యాన్ని పంపిణీ చేయడానికి రంగం సిద్ధం చేశారు. సాధారణ బియ్యంలో 158 గ్రాములో 45 గ్రాముల కార్బోహైడ్రేట్, ప్రొటీన్ 4.3 గ్రాములు, ఫైబర్ 0.6 గ్రాములు, మాంసకృతులు 0.4 గ్రాములు ఉంటున్నాయి. దీంతో పూర్తిస్థాయి పోషకాలు లభించకపోవడంతో ప్రజల్లో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. బలవర్ధక బియ్యంలో విటమిన్, మినరల్స్‌ను కృత్రిమంగా కలుపుతారు. ఐరన్, జింక్, ఐయోడిన్‌తోపాటు విటమిన్ ఎ, బి1, బి2, బి3, బి6, బి9, బి12, డి, ఇ విటమిన్లను బియ్యంలో కలుపుతున్నారు. దీనికోసం ప్రత్యేకంగా రైస్ మిల్లులో బ్లెండెడ్ యంత్రాలను సమకూర్చుకున్నారు. వంద కిలోల బియ్యానికి ఒక కిలో పోషకాల బియ్యం కెర్నెల్ కలుపుతారు. ఇందులో ఐరన్ 28 మిల్లీ గ్రాముల నుంచి 42.5 మి.గ్రా., సోడియం ఐరన్ 14 మి.గ్రా. నుంచి 21.25 మి.గ్రా. మధ్య ఉంటే ఫోలిక్ యాసిడ్ 75 మైక్రో గ్రాము నుంచి 125 మైక్రో గ్రాముల వరకు కలుపుతారు. ఇలాగే విటమిన్ బి12ను 0.75 మైక్రో గ్రాము నుంచి 1.25 మైక్రో గ్రాముల వరకు కలపడం ద్వారా జీవక్రియకు అవసరమైన విటమిన్లను అందించే ప్రయత్నం చేస్తున్నారు. తద్వారా ప్రజలు రోగాలకు లోనుకాకుండా ముందస్తు నివారణలో భాగంగా పోషకాహారం అందించబోతున్నారు. బియ్యం బ్యాగులను ఫోర్టిఫైడ్ రైస్ అని గుర్తించేలా వాటిపై 'ఎఫ్' గుర్తు వేస్తారు. పోషకాల బియ్యం తప్పనిసరి సంచులపై ముద్రిస్తుంటారు.లి కరీంనగర్ జిల్లాలో రా రైస్ మిల్లులు 82, బాయిల్డ్ రైస్ మిల్లులు 87 ఉంటే ఇందులో 7 మిల్లులు బ్లెండెడ్ యంత్రాలను బిగించుకొని పోషకాహారాన్ని అందించే బలవర్ధక బియ్యాన్ని తయారు చేస్తున్నారు. దీని కోసం ప్రత్యేక యంత్రాలను బిగించుకున్నారు. దీనికోసం భారీగా నిధులు వెచ్చించారు. బలవర్ధక బియ్యాన్ని శాస్త్రీయ పద్ధతిలో తయారుచేస్తున్నాం. ఆహార తనిఖీ అధికారుల మార్గనిర్దేశాలకు అనుగుణంగా బియ్యాన్ని తయారుచేస్తున్నారు. విటమిన్లు కలిపే సమయంలో సుశిక్షితులైన సిబ్బంది శాస్త్రీయ పద్ధతిలో కలపాల్సి ఉంటుంది. బలవర్ధక బియ్యం తయారుచేసిన తరువాత వాటిని ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహిస్తున్నాం. మాకు ఉన్న రైస్ మిల్లుల్లో నిత్యం 100 టన్నుల సామర్థ్యంతో ధాన్యాన్ని మరాడించి బలవర్ధక బియ్యంగా మలుస్తున్నాం.